ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343.

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 14 | సంచిక 206 | విజయవాడ, జనవరి 29, 1974 మంగళవారం | 4 పేజీలు 18 పైసలు

123085

"జంటగా దంపతుల స్నానాలు"

లండన్, జనవరి 28— దంపతులు జంటగా స్నానాలు చేయాలని బలవంతపూర్వకంగా చేసిన ప్రకటనవల్ల ఇద్దరు పార్లమెంటు సభ్యులు రాజీనామా చేసినట్లు తెలిసింది.

ఈ సందర్భంలో ప్రచురించిన ఫొటో కూడా అనుచితంగా వున్నట్లు పేర్కొన్నారు. గాన్సు పొదువుగా వాడాలని తాను కోరుతున్నానని, అయితే ఈ విధంగా ప్రభుత్వ సంస్థ ప్రచారం చేయడం అసమంజసంగా వుందని పార్లమెంటు సభ్యులు శ్రీ స్టోక్స్ అన్నారు.

టోనెక్ కిన్ పే కూడా విస్మయం ప్రకటించారు.

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు, శుక్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక సులభ్యాదులకు చికిత్స చేయబడును.

పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి

డా॥ రాయ్ సుప్త రోగముల నివారణ నిపుణులు.

గాంధీనగరం—అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ-3. ఫోన్: 74658

సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు

[ఆదివారం ఆస్పత్రి పనిచేయును]

కల్లోలితమైన గుజరాత్ రాజధానిలో సైన్యంచే అధికారం స్వీకారం

అహమ్మదాబాద్, జనవరి 28—

అహమ్మదాబాద్ నగరాన్ని నేటి మధ్యాహ్నానుంచి సైన్యం పూర్తి కంట్రోల్ కిందికి తీసుకొన్నది. శాంతి భద్రతల పరిరక్షణకు సైన్యం సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

నగరంలో నిరవధికంగా కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూను ధిక్కరిస్తే కాల్చివేతకు ఉత్తర్వులు జారీచేశారు.

అహమ్మదాబాద్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు నగరంపై కంట్రోల్‌ను నేడు సైన్యం హస్తగతం చేసుకొన్నది.

నిరవధికంగా నగరంలో కర్ఫ్యూ విధించారు.

శాంతి తపాలాశాఖ, సహకారవాయు కమిషన్, విద్యుత్శక్తి, డాక్టర్లు, నర్సులు, పోలీసులు, హోంగార్డ్స్, మిల్లు కార్మికులు, ఇతర నిత్యావసర సర్వీసుల సిబ్బందిని కర్ఫ్యూ నుంచి మినహాయించారు

కడచిన నాలుగు రోజులలో 11 మంది మరణించారు. దుండగులు జరిపిన కాల్పులలో ఇద్దరు పోలీసు అధికారులు మరణించారు.

గుజరాత్‌లో ఇతర ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు అధికార ప్రతి పేర్కొన్నారు.

బోనెక్ కిన్ పే కూడా విస్మయం ప్రకటించారు.

అహమ్మదాబాద్ నగరాన్ని నేటి మధ్యాహ్నానుంచి సైన్యం పూర్తి కంట్రోల్ కిందికి తీసుకొన్నది. శాంతి భద్రతల పరిరక్షణకు సైన్యం సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

నగరంలో నిరవధికంగా కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూను ధిక్కరిస్తే కాల్చివేతకు ఉత్తర్వులు జారీచేశారు.

అహమ్మదాబాద్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు నగరంపై కంట్రోల్‌ను నేడు సైన్యం హస్తగతం చేసుకొన్నది.

నిరవధికంగా నగరంలో కర్ఫ్యూ విధించారు.

శాంతి తపాలాశాఖ, సహకారవాయు కమిషన్, విద్యుత్శక్తి, డాక్టర్లు, నర్సులు, పోలీసులు, హోంగార్డ్స్, మిల్లు కార్మికులు, ఇతర నిత్యావసర సర్వీసుల సిబ్బందిని కర్ఫ్యూ నుంచి మినహాయించారు

కడచిన నాలుగు రోజులలో 11 మంది మరణించారు. దుండగులు జరిపిన కాల్పులలో ఇద్దరు పోలీసు అధికారులు మరణించారు.

గుజరాత్‌లో ఇతర ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు అధికార ప్రతి పేర్కొన్నారు.

బోనెక్ కిన్ పే కూడా విస్మయం ప్రకటించారు.

నిర్మానుష్యంగా వున్న అహమ్మదాబాద్ నగరవీధులు

శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను సైన్యం స్వీకరించడంతో నేటి మధ్యాహ్నాని కల్లా అహమ్మదాబాద్ నగర వీధులు నిర్మానుష్యంగా వున్నాయి.

నేటి ఉదయం ఆరుగంటలకు కర్ఫ్యూను సడలించినప్పుడు పౌరులు తమ నిత్య జీవితావసర వస్తువులను కొనుగోలు చేసుకొన్నారు. అన్నుపు నగర వీధులలో పెద్ద రద్దీ కన్పించింది.

నేటి మధ్యాహ్నానికల్లా షాపులు, దుకాణాలు మూసివేశారు. పౌరులు తమతమ గృహాలకు వెళ్ళిపోయారు

నేటి మధ్యాహ్నం 12-00 గంటలకు తిరిగి కర్ఫ్యూ విధించారు.

కీలకమైన స్థానాలలో సైన్యం

కీలకమైన స్థానాలలో సైన్యం కాపలా వుంది.

గృహాలనుంచి ప్రజలను బయటికి రావద్దని, నిత్యావసరాలనుంచి రాళ్ళు దివ్వవలదని ఆకాశవాణి, అహమ్మదాబాద్ కేంద్రం పదేపదే ప్రజలను హెచ్చరిస్తున్నది

ఇంతకుపూర్వం జారీచేసిన కర్ఫ్యూ పొడుగున రద్దుచేశారు.

నిన్న రాత్రివరకు 200 దుకాణాలకు ప్రదర్శకులు నిప్పుపెట్టారు.

50 దుకాణాలను వగులగొట్టినట్లు అధికార ప్రతినిధి ధృవపరచారు.

నిన్నటివుంచి అల్లర్లు ఇతర ప్రాంతాలకుకూడా విస్తరించాయి.

కర్ఫ్యూను ధిక్కరించితే కాల్చివేత

హింసాయుత చర్యలకు పాల్పడిన, కర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించిన కాల్చివేతకు ఉత్తర్వులు జారీ చేశారు.

నిన్న రాత్రి తొమ్మిది దుకాణాలను లూటీ చేశారు. అయిదు దుకాణాలను తగులబెట్టారు.

రాజ్‌పిప్లాలో కాల్పులు

రాజ్‌పిప్లాలో జరిగిన కాల్పులలో మృతుల సంఖ్య నూరుకు పెరిగింది.

మరోకరి పరిస్థితి ప్రమాదకరంగావుంది

నవజీవన్‌పై నిన్న స్థానిక కాంగ్రెసు శాసన సభ్యుల ఇంటిపైన ప్రజలు దాడిచేసి నప్పుడు ఈ కాల్పులు జరిగాయి

"గాంధీజి జన్మించిన భూమికి సిగ్గుచేటు"

పరమపవిత్ర దర్శనాలకు ఆహారధాన్యాల కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారినాయకె న్యూఢిల్లీలో మహాత్మా గాంధీ సమాధికి పుష్పాంజలి ఘటిస్తున్నప్పటి ఫొటో

19 మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్ల రద్దు

అసెంబ్లీలో మంత్రి శ్రీ రాజమల్లు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28—

గుంటూరు, విశాఖపట్నం వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. మొదటి సంవత్సరం కోర్సులో చేరిన విద్యార్థులలో 19 మంది అడ్మిషన్లు రద్దుచేసినట్టు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు శాసన సభలో చెప్పారు.

మరొక విద్యార్థినుంచి ప్రభుత్వానికి సంజాయిషీ అందవలసి వున్నదని ఆయన వివరించారు.

శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి, సి.వి.కె. రావు, వెంకటరత్నం కలిసి తెచ్చిన సావదాన తీర్మానానికి జవాబిస్తూ, ఈ విద్యార్థులలో ఇద్దరు ఒక ఆనరరీ ప్రొఫెసర్ కుమారులని, ఒక విద్యార్థి గుంటూరు మెడికల్ కాలేజి ప్రొఫెసర్ కుమారుడని మంత్రి చెప్పారు.

మంత్రి తమ ప్రకటనలో అయిదు గురు అధికారుల పస్పెన్షన్ గురించి మాత్రమే వివరించారు. డైరెక్టర్, అదనపు డైరెక్టర్ "లీవ్"పై వెళ్ళినట్టు చెప్పారు. ఇంతకంటె వివరాలు చెప్పడానికి ఆయన తిరస్కరించారు.

పెక్కు సందేహాలకు సమాధానాలకోసం సభ్యులు అనుబంధ ప్రశ్నల వర్షం కురిపించారు.

అధికారులలో కొందరివల్ల వివక్ష చూపరాదని, అందరిని సమానంగా పరిగణించాలని సభ్యులు సూచించారు.

ఇప్పుడు అడ్మిషన్స్ రద్దు చేయబడిన వారి స్థానంలో వెయిటింగ్ లిస్టులో వున్న వారికి అవకాశం కల్పిస్తారా అని శ్రీ వి. శ్రీకృష్ణ ప్రశ్నించగా, సమాధానం చెప్పడానికి మంత్రి నిరాకరించారు.

ఈ వ్యవహారంలో విద్యార్థులు నేరస్తులు కారని, అందువల్ల వారిని శిక్షించరాదని శ్రీమతి అనసూయమ్మ, శ్రీ సి. వి. కె. రావు వాదించారు.

ఈ అంశం దర్యాప్తులో వున్నందున తాను ఇంతకంటె వివరాలు వెల్లడించజాలనని మంత్రి చెప్పారు. సమాధానంకోసం అడిగే హక్కు సభ్యులకు వున్నదని స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి చెప్పారు.

సభ్యుల సందేహాలను, వివరణలను తీర్చడానికి సిద్ధంగావుండాలని స్పీకర్ మంత్రికి సూచించారు.

వైద్య విద్య పరిశీలనకు కమిషన్

ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, జనవరి 28— వైద్య విద్యకు సంబంధించిన మొత్తం సమస్యల పరిశీలనకు ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

తమ శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో ఈ విషయం ప్రకటిస్తూ, ప్రీ-మెడికల్ స్థాయి నుంచి పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయివరకు వైద్య విద్యను పునర్వ్యవస్థీకరించే విషయమై కమిషన్ పూర్తిగా పరిశీలిస్తుందని ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ చెప్పారు.

జాతీయస్థాయిలో వైద్యవిద్యను అభివృద్ధివరచడానికి ఈ పరిశీలన తోడ్పడగలదని ఆయన అన్నారు.

వేతనాల హెచ్చింపు కోరికలపై ప్రభుత్వంవిర్ణయాన్ని అంగీకరించి తిరిగి పనిలో ప్రవేశించాలని ఆయన జూనియర్ డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు.

వివిధ ప్రాంతాలలో వైద్య విద్యార్థులలో, జూనియర్ డాక్టర్లలో అశాంతివల్ల తాము కలత చెందుతున్నామని ఆయన పేర్కొన్నారు. మొత్తం వైద్య విద్యా విధానంలో మార్పు అవసరమని ఆయన అన్నారు.

నియమవిరుద్ధంగా ఏళ్ళ తరబడి తాత్కాలిక ఉద్యోగుల కొనసాగింపు

ప్రభుత్వంపై సర్వీస్ కమిషన్ విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28— నియమ నిబంధనలను నిర్లక్ష్యం చేసి, సంవత్సరాల తరబడి వందలాది ఉద్యోగులను తాత్కాలిక ప్రాతిపదికపైనే వుంచడంవల్ల ప్రభుత్వాన్ని పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీవ్రంగా విమర్శించింది.

1970-71కు సంబంధించి సర్వీస్ కమిషన్ ప్రత్యేక నివేదిక శాసనసభకు సమర్పించబడింది.

ఆ సంవత్సరంలో 6483 ప్రభుత్వ సబార్డినేట్ సర్వీసులలో నియామకాలకు సంబంధించి మూడు నెలలకు మించి తాత్కాలిక ఉద్యోగులను పొడిగించడానికి కమిషన్ అంగీకరించిందని పేర్కొంటూ, అయితే ఇలాంటి అంగీకారం యివ్వని పెక్కుసందర్భాలలో, ఆయా తాత్కాలిక ఉద్యోగుల స్థానంలో శాశ్వత ఉద్యోగుల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపడంలోను, తాత్కాలిక ఉద్యోగుల తొలగింపులోను ఆయా శాఖలు నిర్లక్ష్యాయని నివేదిక విమర్శించింది.

మూడు నెలలకు మించి తాత్కాలిక ఉద్యోగుల పొడిగింపుకు సర్వీస్ కమిషన్ అనుమతి పొందవలసిన శక్తి బద్ధమైన బాధ్యతను కమిషన్ గుర్తుచేస్తూ, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం చాలా తీవ్రమైన విషయమని నివేదికలో పేర్కొన్నది.

నిబంధనలకు విరుద్ధంగా ఏ అధికారి అయినా నడుచుకున్నపుడు, నియమ విరుద్ధంగా నియమించబడిన ఉద్యోగుల జీతాలను అపరాధియైన ఆ అధికారి నుంచి వసూలు చేయాలని కమిషన్ నివేదికలో సూచించింది.

యు. పి. ఎన్నికలలో చిహ్నాల కేటాయింపు సమస్య

లక్నో, జనవరి 28 — ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో సంయుక్త సోషలిస్టు పార్టీ, ముస్లిం మజ్లిస్, వి. కె. డి. లతో కూడిన త్రివర్ణ కూటమి అభ్యర్థులకు అందరికీ భారతీయ క్రాంతిదళ్ ఎన్నికల చిహ్నాన్ని కేటాయించకపోవచ్చునని అధికార వర్గాలనుబట్టి తెలుస్తున్నది

ఎస్. ఎస్. పి. మజ్లిస్ పార్టీల అభ్యర్థులు తమను ప్రతిపాదించిన వారి పేరుపై తమ స్వంత పార్టీల పేర్లు ఉదహరించినట్లు ఎన్నికల డైరెక్టర్ కార్యాలయం ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే చిహ్నం మాత్రం వి. కె. డి చిహ్నం కేటాయించాలని అడిగారు.

ప్రధానితో బహుగుణ చర్చలు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ విన్నవ్రమని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చలు జరిపారు. ఆయన తమ రాష్ట్ర పరిస్థితి గురించి వివరించినట్లు తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ అవగాహన

యు. పి. అసెంబ్లీ ఎన్నికలలో సీటుల పద్ధతులపై సోషలిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

అదు పరిమాణ వర్గాలలో తప్ప తమ మధ్య పోటీ వుండరాదని ఈ పార్టీల నాయకులు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

ఎన్నికల ఏర్పాట్లు

ఎన్నికలు జరిగే నాలుగు రాష్ట్రాలలో ఆ సమయంలో పెట్రోల్ సరఫరా నిర్విఘ్నంగా జరపడానికి కేంద్ర మంత్రి శ్రీ వాడ్రా హామీ ఇచ్చినట్టు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ స్వామినాథన్ చెప్పారు.

ఈ ఏడాది పెట్రోల్ ధరల పెరుగుదలవల్ల ఎన్నికల వ్యయం ఎక్కువగా వుండవచ్చునని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

బీహార్‌లో మదుపరి అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలలో జైలులో వున్న సక్సలైట్ నాయకుడు తుఫాన్ శుంద్రమోహన్ నామినేషన్ దాఖలు చేశారు.

నిక్కింలో ఒక మనిషికి ఓటు పద్ధతిపై జరిగే మొదటి పోలింగ్ ఏప్రిల్‌లో జరుగుతాయని శ్రీ స్వామినాథన్ చెప్పారు.

దేశంలో డాక్టర్ల సమ్మె

బొంబాయి, జనవరి 28— న్యూఢిల్లీలో సమ్మె చేస్తున్న జూనియర్ రెసిడెంట్ డాక్టర్లవల్ల సామాన్యత నూతకంగా నేడు దేశమంతటా డాక్టర్ల రెండు రోజుల సమ్మె ప్రారంభమైంది. మహారాష్ట్రలోని గవర్నమెంట్, మునిసిపల్ ఆసుపత్రులలో పని చేస్తున్న దాదాపు 2 600 మంది రెసిడెంట్ డాక్టర్లు తమ పనులకు గైర్‌హాజరైనారు. ఒక్క బొంబాయినగరంలోనే 1500 మంది డాక్టర్లు సమ్మెలో చేరారు.

రెసిడెంట్ డాక్టర్ల అఖిలభారత సమాఖ్య చేసిన విజ్ఞప్తి మేరకు ఈ సమ్మె ప్రారంభమైంది.

జైపూరులో

జైపూరు, జనవరి 28 -ఇక్కడ సవాయ్ మాన్‌సింగ్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లు, రిజిస్ట్రార్లు నేడు 48 గంటల సమ్మె ప్రారంభించారు.

గుంటూరులో

గుంటూరు, జనవరి 28— గుంటూరు హౌస్ సర్జన్ల సంఘానికి చెందిన 200 మంది పైగా డాక్టర్లు నేడు 48 గంటల సామూహిక సమ్మె ప్రారంభించారు.

మద్రాసు

తమిళనాడులో 230 మంది హౌస్ సర్జన్లు నేడు పనులకు గైర్‌హాజరైనారు. ఆసుపత్రులలో పనులకు అంతరాయం కలగలేదని ఆరోగ్య శాఖ అధికారులు చెప్పారు.

ఢిల్లీలో డాక్టర్ల ధరణ

న్యూఢిల్లీ, జనవరి 28— ఇక్కడ సమ్మె చేస్తున్న కొన్ని వందలమంది జూనియర్ డాక్టర్లు తమ కోరికలను వెంటనే ఆమోదించాలని కోరుతూ నేడు కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ గృహం ముందు ధరణ ప్రారంభించారు. పెక్కుమంది లేడీ డాక్టర్లు కూడా ఆందోళనలో పాల్గొన్నారు.

క్రమబద్ధమైన వేతనాల స్కేల్స్‌ను, తగిన పర్వీను నిబంధనలను కోరుతూ ఈనెల ఒకటవ తేదీ నుంచి రాజధానిలో రెండువేల మంది పైగా జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్నారు.

"పోస్టుకార్డును రద్దుచేసే ప్రతిపాదన లేదు"

కేంద్ర మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 28—పోస్టు కార్డును రద్దుచేసే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి తన మంత్రిత్వశాఖ సంప్రతింపుల సంఘం సమావేశంలో స్పష్టం చేశారు.

అయిదవ ప్రణాళికా కాలంలో తంతి, తపాలా శాఖకు ఖర్చుచేయ సంకల్పించిన 1087 కోట్ల రూపాయలలో కనీసం 900 కోట్ల రూపాయలను దేశీయ వనరులనుంచి సమీకరించవలసివుంటుందని ఆయన పేర్కొన్నారు.

పే కమిషన్ సిఫారసులవల్ల ఏడాదికి అదనంగా 26 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి వుంటుందని ఆయన చెప్పారు.

దేశీయ వనరులలో కొరత వల్లనే కమ్యూనికేషన్‌ల వ్యవస్థ అభివృద్ధి దెబ్బతినగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

తక్కువ ప్రణాళికా లక్ష్యాలను సాధించడంలో వైఫల్యాలకు కారణాలను పరిశీలించి, అట్టి వైఫల్యాలు అయిదవ ప్రణాళికలో రాకుండా చూడవలసిందిగా అధికారులను తాను కోరినట్టు మంత్రి చెప్పారు.

హిందుస్థాన్ కేబుల్స్, టెలిఫోన్ పరిశ్రమలు ఇటీవల తమ ఉత్పత్తిని పెంచగలిగినవని, అవి మన అవసరాలను తీర్చే దశకు చేరాయని మంత్రి చెప్పారు.

క్రాస్‌బార్ ఎక్స్‌చేంజ్‌లలో కొన్ని లోపాలను సరిదిద్దడానికి పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

క్రాస్ బార్ ఎక్స్‌చేంజిలు ఈ సంవత్సరాంతానికి సంతృప్తికరంగా పని చేయగల వన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్త పరిచారు.

టెలిగ్రామ్స్ త్వరితగతిని చేరడానికి తంతి తపాలాశాఖ ఒక కార్యక్రమాన్ని రూపొందించినట్టు ఆయన చెప్పారు.

ఢిల్లీనుంచి అన్ని రాష్ట్ర రాజధానులకు టెలిగ్రామ్‌లు మూడు గంటలలో చేరేట్టు చూడడం ఈ కార్యక్రమంలో కొలిచిక అని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

టెలికమ్యూనికేషన్స్ విస్తరణకు అనుగుణంగా మరమ్మతులు రిక్రూట్‌మెంట్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు.

ఇందులో భాగంగా కడచిన ఏడాది ఒక తరగతి ఉద్యోగులను, ఇంజనీరింగ్ సూపర్‌వైజర్లు నాలుగు వేలమందిని రిక్రూట్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

అయిదవ ప్రణాళికలో టెలికమ్యూనికేషన్స్‌కు లక్షమంది ఉద్యోగులు అవసరం కాగలరని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

లోకం తీరు

"కొబ్బరి నూనె, కమ్మటి వాసన వస్తోందే, నెయ్యిలా!"

"వాసన రావటమే కాదు, నెయ్యే!"

రైతులకు సమగ్రమైన ప్యాసు పుస్తకాల పంపిణీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28— రైతులకు సర్వసమగ్రమైన పాసుపుస్తకాలను అందజేసే విషయం ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుందని ఉపముఖ్యమంత్రి శ్రీ వి. మధ్వారెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

ఈనెల 30 వ తేదీన జరుగనున్న మంత్రి మండలి పునఃసంఘం సమావేశంలో ఈ విషయాన్ని చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు

ఎరువుల సత్రమ పంపిణీకి రైతులకు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఉపముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు ఉపసంహరించుకొనడం జరిగింది.

"గత 10, 11 సంవత్సరాలుగా రైతులకు పాసు పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వం వాగ్దానాలు చేస్తున్నది. ప్రస్తుతం వాగ్దానాలు చేయలేము. వాగ్దానం చేసిన తరువాత దానిని భంగపరచడం ఇష్టంలేదు." అని శ్రీ వి.వి. సుబ్బారెడ్డి అన్నారు.

కాంగ్రెసు పక్షం చీఫ్‌విప్ శ్రీ ఏ. వీరన్న తీర్మానంపై ప్రసంగిస్తూ ఈ తీర్మానం కేవలం ఎరువుల పంపిణీకి పరిమితమై వున్నందున తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

తీర్మానంపై జరిగిన చర్చలో అన్ని పక్షాలకు చెందిన 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

మీర్‌ఆలం ట్యాంకి అభివృద్ధి

150 వేలు కేటాయించినట్టు కౌన్సిల్‌లో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28— లక్ష 50 వేల రూపాయల వ్యయంతో మీర్‌ఆలం ట్యాంకును విలాస యాత్రా కేంద్రంగా అభివృద్ధి పర్చనున్నట్టు టూరిజం శాఖ మంత్రి డాక్టర్ దేవానందరావు నేడు శాసనమండలిలో ప్రకటించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ సూర్యప్రకాశ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ పథకానికై వ్యయపర్చనున్న సొమ్ము రాష్ట్రంలో విలాసయాత్రా కేంద్రాల అభివృద్ధికి కేంద్రం మంజూరుచేసిన మొత్తమని ఆయన వివరించారు.

హరిజనులపై అత్యాచారాల నిరోధానికి గట్టి చర్యలు

శాసనసభలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28—రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో హరిజనులపై అత్యాచారాలు అన్న విషయం నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చర్చనీయాంశంగా మారింది.

ఇటువంటి కేసులలో కఠిన చర్యలు గైకొనవలసినదిగా జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్న హామీని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

ఇటువంటి సందర్భాలలో జూనియర్ అధికారులకు బదులు స్వయంగా దర్యాప్తు జరుపవలసినదిగా జిల్లా కలెక్టర్లను, పోలీసు సూపరింటెండెంట్లను ఆదేశించినట్టు ఆయన వెల్లడించారు.

మహబూబ్‌నగర్ జిల్లా, హనన్‌వాడ్‌లో ఒక హరిజనుడిని తల పగం గొరిగి వీధులలో వూరేగించారన్న విషయంపై ఒక సభ్యుడు ప్రశ్నించగా, ముఖ్యమంత్రి ఆ సంఘటన జరిగిందని అంగీకరిస్తూ, కోర్టులో ఆ సంఘటనకు కారకులుగా ఆరోపించిన వారిపై కేసును కొట్టివేయడం జరిగిందని చెప్పారు.

"అది చాలా దారుణమైన సంఘటన. జరిగి కూడా చాలా కాలమైంది. కోర్టు తీర్పుపై ప్రభుత్వం ఎందుకు అప్పీలు చేయలేదో తనుక్కుంటాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

చిత్తూరు జిల్లాలో హరిజనులపై భూస్వాములు జరుపుతున్న అత్యాచారాలను కూడా శ్రీ కృష్ణ ఒక సావధాన తీర్మానం ద్వారా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రెండు కేసులు రిజిస్టరుచేసి, 22 మందిని అరెస్టుచేసి, బెయిలుపై విడుదలచేయడం జరిగిందని ముఖ్యమంత్రి తరపున శ్రీ రాజారాం తెలియజేశారు.

లెజిస్లేటర్లందరికీ నివాస గృహాలలో టెలిఫోన్లు

శాసనసభలో స్పీకర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28—నియోజకవర్గం అలవెన్స్ 250 రూపాయలు చెల్లింపు, నివాస గృహాలలో టెలిఫోన్ సదుపాయాలు కల్పనలోపాటు లెజిస్లేటర్లకు మరికొన్ని సౌకర్యాలు కలిగించడానికి కృషియించినట్టు స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

లెజిస్లేటరుకు మరికొన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ఎమినిటీస్ కమిటీలు చేసిన 20 సిఫారసులను ఆయన చదివి వినిపించారు.

శ్రీకాకుళం, విశాఖ, చిత్తూరు జిల్లాలలోని నియోజకవర్గాలకు చెందిన సభ్యులు అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు రాకపోకల విమాన ప్రయాణాలు చేయడానికి అనుమతించాలని సిఫారసుచేశారు.

నియోజకవర్గం అలవెన్సుకు మాదిరిగా సభ్యులకు ఐదు, రెండు పాసులను ఇవ్వవచ్చునని పి. పి. బి. సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ సూచించగా, ప్రస్తుత రాష్ట్ర ఆర్థికదుస్థితి దృష్ట్యా కొరత్యాల పెంపుదలను వాయిదావేయాలని శ్రీమతి శుశ్వరీబాయి పలహాఇచ్చారు.

1974 జనవరి 29 మంగళవారం	1974 జనవరి 30 బుధవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శు॥ షష్ఠి రా॥ 9-50 రేవతి రా॥ 1-49 వర్జ్యం: మా॥ 1.40 నుంచి 3-17 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి: రా॥ 9-13 అశ్వని: రా॥ 1.44 వర్జ్యం: రా॥ 9-45 నుంచి 11-21 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

గుజరాత్ కల్లోలం

ఆహార సమస్యపై ప్రస్తుతం గుజరాత్‌లో ఏర్పడినంతటి తీవ్రమైన కల్లోలం స్వాతంత్ర్యానంతరం ఇండియాలో ఎక్కడా ఏర్పడలేదేమో!

ప్రతిరోజు అక్కడ ఏదో ఒక పట్టణంలో పోలీసు కాల్పులు జరుగుతున్నాయి; ఇద్దరో, ముగ్గురో మరణిస్తూనే వున్నారు; ఏదో ఒక పట్టణంలో కర్ఫ్యూ విధించడం జరుగుతూనే వున్నది. శాంతి భద్రతల రక్షణలో పోలీసులు వైఫల్యం చెందినందున, అహమ్మదాబాద్ పట్టణ శాంతి భద్రతల బాధ్యతను సైనికులకు అప్పగించవలసి వచ్చింది. మొత్తంపై నేడు గుజరాత్ మండుతున్న అగ్నిపర్వతంవలె వున్నది.

నిజానికి, గుజరాత్‌లోకాని, మరొక రాష్ట్రంలో కాని ఆహార పరిస్థితి ఈ యేడాది ఇంతగా తీవ్ర రూపం ధరించవలసిన అవసరంలేదు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట బాగా పండినందున, కడచిన సంవత్సరంలో కంటె ఆహార పరిస్థితి మెరుగుగా వుండగలదని ఆశిస్తున్న సమయంలో ఈ విధంగా జరగడం అత్యంతశోచనీయం. ఇందుకు కారణం?

జనసంఘం ఈ కల్లోలాలను రెచ్చగొడుతున్నదని కేంద్ర ప్రభుత్వం నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిలోని నిజానిజాల జోలికి మేమిప్పుడు పోవడంలేదు. వాస్తవం ఏదైనప్పటికీ, ఇట్టి ఆరోపణలు చేయడంవల్ల రాజకీయంగా ప్రయోజనం వుండవచ్చునేమోగాని, సమస్య పరిష్కారానికి మాత్రం అవి ఎంత మాత్రం తోడ్పడవు.

గుజరాత్‌లో ప్రజలకు ఆహారధాన్యాలను సరఫరాచేసే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించింది. కాని, సక్రమంగా పంపిణీ చేయలేకపోయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతకు, ఆహారధాన్యాల పంపిణీ వ్యవస్థ నిర్వహణలో వైఫల్యానికి నిదర్శనం. తత్ఫలితమే నేడు గుజరాత్‌లో జరుగుతున్న పోలీసు కాల్పులు, మరణాలు, కల్లోలాలు, కర్ఫ్యూలు. కాగా, ఇందుకు బాధ్యతను మరొకరిపై నెట్టడానికి ప్రయత్నించడంవల్ల ఎంత మాత్రం ప్రయోజనం వుండదు.

నేడు గుజరాత్ ప్రజలకు కావలసింది, ఈ కల్లోలాలకు కారకులెవరనికాదు. వారికి కావలసింది చౌక ధరలకు అవసరమైనన్ని ఆహార ధాన్యాలు. ఈ సమస్య పరిష్కారం కానంతవరకు గుజరాత్‌లో యథాపూర్వ పరిస్థితి ఏర్పడే అవకాశాలు కానరావడంలేదు.

ఈ పరిస్థితిని చూస్తూ వూరుకుంటే, అది మరింత తీవ్ర పరిణామాలకు దారితీసే ప్రమాదంవున్నది. అయితే, కేంద్రం కేవలం చూస్తూ వూరుకున్నదని మా తాత్పర్యం కాదు. అది గుజరాత్‌కు కొంతవరకు ఆహారధాన్యాలను తరలించకపోలేదు. శాంతి భద్రతల రక్షణకు సైన్యాన్ని పంపించకపోలేదు.

కాని, ఈ చర్యలు చాలవు. పరిస్థితిని చక్కదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం విఫలమైనందున, కేంద్రం మరింత తీవ్రమైన, మరింతగా సమర్థమైన చర్యలు గైకొని, నెల రోజులుగా ప్రశాంతికి నోచుకోని ఆ రాష్ట్రంలో యథాపూర్వస్థితిని నెలకొల్పడానికి వెంటనే ఉద్యమించాలి.

"హోటల్ నిరుద్యోగ"

విజయవాడ, జనవరి 28— విద్యావంతులైన నిరుద్యోగులు అయిదుగురుకలిసి ఇక్కడి కొత్తపేటలో "హోటల్ నిరుద్యోగ" అన్న పేరుతో చిన్న హోటలును ప్రారంభించారు.

నలుగురు మెట్రిక్యులేట్లు, ఒక పి. యు. సి. ప్యాసైన యువకులు ఉద్యోగాలకోసం వెదకి, వేసారి, చివరకు వ్యాపారం చేద్దామని ఋణాలకు అర్థించారు. తగిన హామీ ఇవ్వలేకపోవడం కారణంగా వారికి ఋణం లభించలేదు.

ఇక ఇలాకాదని, వారు తమ సొంత డబ్బు మరుసటిరోజు వరకు ప్రోగుచేసి హోటల్ పెట్టారు. రోజూ 100 రూపాయలకు పైబడి అమ్మకం జరుగుతున్నది. ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో వారు వ్యాపారం కొనసాగిస్తున్నారు.

అహ్మదాబాద్ శాంతి భద్రతల బాధ్యత సైన్యానికి అప్పగింత

అహ్మదాబాద్, జనవరి 27— అశాంతియుతమైన అహ్మదాబాద్ నగరం శాంతి భద్రతలను రేపు మధ్యాహ్నంనుంచి స్వీకరించవలసిందిగా సైన్యాన్ని ఆదేశించారు.

ఆర్డర్లను అణచడం, శాంతిభద్రతలను కాపాడడంలో సివిల్ అధికారులతో సహకరించడానికి సైన్యాన్ని పిలిపించడం జరిగింది.

రేపు ఉదయం ఆరు గంటలకు నడపించవున్న కర్ఫ్యూను తిరిగి రేపు మధ్యాహ్నం సైన్యం వచ్చినప్పుడు తిరిగి ఉత్తర్వులు జారీ చేసేవరకు విధించాలని రాష్ట్ర ప్రభుత్వాధికారులు సైనికాధికారులు సంయుక్తంగా నిర్ణయంగైకొన్నారు.

"కర్ఫ్యూను కట్టుదిట్టంగాఅమలుపర్చడం జరుగుతుంది ఉల్లంఘించిన వారెవరైనా" కాల్చివేయడం జరుగుతుంది.

కర్ఫ్యూ వేళలో సంచరించడానికి "పాస్‌లు" తీసుకొన్నవారు పోలీసు కమిషనర్ నుంచి క్రొత్తగా పర్మిట్లు తీసుకోవాలి

తీవ్రమైన అశాంతికిగురైన ప్రాంతంలో ఇదివరకే సరిహద్దు భద్రతా దళాన్ని పిలిపించారు.

అరిపారిగా 1969 లో మతకల్లోలాలు జరిగినప్పుడు అహమ్మదాబాద్‌కు సైన్యాన్ని పిలిపించారు.

"నగరంలో సంఘ విద్రోహశక్తులు లూటీలు, గృహదహనాలకు పాల్పడడం ద్వారా అరాజకత్వాన్ని, జీవనాధార వస్తువులను స్వాధీనంచేయడంవల్ల, ఉత్పత్తి కార్యక్రమాలూ విఘ్నమైన మిల్లు కార్మికులను బెదరించడంవల్ల సైన్యాన్ని పిలిపించడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ నేటి రాత్రి రేడియో ప్రసంగంలో ప్రకటించారు

శ్రీ హితేంద్రదేశాయ్ వ్యాఖ్య

కల్లోలితమైన నగరానికి సైన్యాన్ని పిలిపించాలని రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయం "చాలా దురదృష్టకరమైనదే" అని మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ వ్యాఖ్యానించారు.

తమవల్ల ప్రజలు విశ్వాసం కోల్పోయినందువల్ల ప్రభుత్వం రాజీనామా చేసివుండవలసిందని ఆయన వ్యాఖ్యానించారు.

"ప్రజాస్వామ్యంలో ప్రేమ, విశ్వాసంతో ప్రభుత్వం నడపాలేగాని తుపాకి తూటాలతో కాదు" అని ఆయన వివరించారు.

గుజరాత్ కాల్పులలో మొత్తం 37 మంది మృతి

రాష్ట్రంలో ఇంతవరకు అల్లర్ల సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులలో 37 మంది మరణించారు. 88 మంది గాయపడ్డారు.

వీరు కాక ఒక సబ్‌ఇన్స్పెక్టర్, మరొక పోలీసు అజ్ఞాత వ్యక్తుల కాల్పులలో మరణించారు

ఇంతవరకు పోలీసులు 405 రౌండ్లు కాల్పులు జరిపినట్టు ప్రభుత్వం ప్రకటించింది

అల్లర్ల ఉధృతి

అహ్మదాబాద్, జనవరి 27 — అహమ్మదాబాద్‌లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిన దృష్ట్యా నేటి అర్ధరాత్రి నుంచి రాష్ట్ర రిజర్వు పోలీసు, సివిల్ పోలీసు దళంమంచి శాంతి భద్రతల బాధ్యతను సైన్యం స్వీకరించవచ్చునని తెలుస్తున్నది. అప్రమత్తంగా వుండవలసిందని సైన్యాన్ని ఆదేశించారు.

తిరిగి కర్ఫ్యూ

దౌర్జన్యాలు చెలరేగడంతో పరిస్థితి పరమటి గట్టు, కంటోన్మెంట్ కారంజనగర్ పోలీసు సెక్షన్ ప్రాంతాలు మినహా నగరంలో తిరిగి 16 గంటలపాటు నేటి మధ్యాహ్నం నుంచి కర్ఫ్యూ ప్రవేశపెట్టారు.

దుకాణాల లూటీలు, గృహదహనాలు అధికమైనాయి.

ధ్రువీకరించబడిన వార్తల ప్రకారం వంద చిల్లర దుకాణాలు ఆహార ధాన్యాల దుకాణాలు, బట్టల దుకాణాలు లూటీజరిగినట్టు తెలుస్తున్నది

అహమ్మదాబాద్‌కు సైన్యం ఆగమనం

అహమ్మదాబాద్, జనవరి 27 — శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ అధికారులకు తోడ్పడే నిమిత్తం సైన్యం నగరంలోకి వచ్చినట్టు అహమ్మదాబాద్ రేడియో నేటి రాత్రి చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

కామన్వెల్త్ క్రీడల పోటీలలో ఇండియాకు రెండు పతకాలు

క్రైస్తుపర్వి జనవరి 27—నేడు ముగిసిన కామన్వెల్త్ క్రీడా పోటీలలో భారతదేశ క్రీడాకారుల జట్టుకు రెండు పతకం, ఒక కాంస్య పతకం లభించాయి

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు: నల్గురి మృతి

హైదరాబాద్, జనవరి 27— విన్న నగరంలో నాలు ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో మొత్తం నల్గురు మరణించినట్టు వెస్టిర్కడ పోలీసు అధికారులు ప్రకటించారు

నయాపూల్ వీధికూలిపడ్డ 18 సంవత్సరాల వయసు గల శ్రీ ఎ వి రామేశ్వర రెడ్డి అనే విద్యార్థి మీదుగా లారీపోయింది

ఆంజనేయశాస్త్రి అనే యువకుడు గాంధి జనరల్ ఆసుపత్రికి వెడుతూ వుండగా బస్సు నుంచి క్రింద పడ్డాడు శాస్త్రి ఒక క్యాంటీన్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు.

బహదూర్‌పురం సమీపాన జరిగిన మరొక ప్రమాదంలో 28 సంవత్సరాల వయస్సుగల బాలయ్య అనేయువకుడు మరణించాడు. అయితే ఆ యువకునికి మతి నిమితంలేదు. వేగంగాపోతున్న కారు వెనుకభాగాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించడంలో ఈ ప్రమాదం జరిగింది.

వందు అనే వ్యక్తి సైకిలుమీదవెడుతూ వుండగా లారీ ఢీ కొనడంతో విపరీతంగా గాయాలు తగిలినాయి ఆ వ్యక్తి, విన్న ఆసుపత్రిలో మరణించాడు.

ఈ కేసులను శ్రీ పి. వి. కృష్ణంరాజు దర్యాప్తు చేశారు.

రాష్ట్ర ఇంజనీర్ల సమస్యల పరిశీలనకు కమిటీ

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జనవరి 27— రాష్ట్రంలో ఇంజనీర్ల సాదక బాధకాలను పరిశీలించడానికి ప్రభుత్వం కమిటీని నియమించవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ మాచన్నాయంగా తెలియజేశారు.

డిప్లొమా ఇంజనీర్ల సిబ్బంది పదస్సు ప్రారంభిస్తూ, ఇంజనీర్ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిశీలించగలదని, అయితే ప్రభుత్వం ఎదుర్కొంటున్న పత్యేక సమస్యలను విస్మరించరాదని అన్నారు.

అదనపు వనరులను సేకరించి ఇంజనీర్లకు వని కల్పించడానికి కృషి చేయాలని అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ఇతోధిక సహాయానికై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగలదని ఆర్థికమంత్రి ప్రకటించారు.

విమానం ఇంటిమీద కూలగా ఆరుగురు దుర్మరణం

బిలాస్పూర్, జనవరి 28—మొన్న ఇక్కడి జరిగిన విమాన ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలైనారు. రెండు ఇంజన్‌ల విమానం ఒకటి ఒక ఇంటిమీద కూలిపోగా ఈ దుర్ఘటన జరిగింది.

దక్షిణ బొంబాయిలో హర్తాళ్

శివసేన హింసాయుత చర్యలకు నిరసన

బొంబాయి జనవరి 28 — దక్షిణ బొంబాయిలోని పోర్టు ప్రాంతంలో హోటల్స్, దుకాణాలు మూసివేశారు వీధులలో వస్తువులు విక్రయించే వారు కూడా హర్తాళ్ చేశారు. మొన్న శుక్రవారంనాడు శివసేన ప్రదర్శన సందర్భంలో హింసాయుత చర్యలకు నిరసనగా ఈ హర్తాళ్ జరిగింది.

ఈ ఆందోళన్లో ఒక హోకర్ మరణించాడు.

బొంబాయిలో బాష్పవాయు ప్రయోగం

బొంబాయి జనవరి 28— మధ్య బొంబాయి వార్లి వద్ద రాష్ట్ర దువ్వుతున్న జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

ఎవరికి గాయాలు తగలలేదని పోలీసు వార్తలమట్టి తెలుస్తున్నది.

పెట్టి అరెస్టు జరగలేదు.

క్రూడ్‌ఆయిల్ ధరల తగ్గింపు

త్వరలో సౌదిఅరేబియా నిర్ణయం

టోక్యో, జనవరి 28—ప్రస్తుతం వున్న క్రూడ్ ఆయిల్ ధరలను తగ్గించడానికి సంబంధించిన "ముఖ్యమైన నిర్ణయాలను" త్వరలో రాజధానిపై జల్ గ్ కొంటారని సౌదిఅరేబియా పెట్రోల్ మంత్రి షేక్ అహమ్మద్ జకియమని అన్నారు.

అంతర్జాతీయంగా సౌది అరేబియాకున్న బాధ్యతల దృష్ట్యా క్రూడ్ ఆయిల్ ధరల విషయం తమదేశం పరిశీలిస్తున్నదని ఆయన పత్రికలవారితో అన్నారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఈ ధరల ప్రభావంగురించి రాజు ఫైజల్ ఆందోళన చెందుతున్నారని అన్నారు.

అల్జీరియా మంత్రి బెలయిడ్ మాత్రం తమదేశం సౌది అరేబియాతో క్రూడ్ ఆయిల్ ధరల విషయంలో విన్నాభిప్రాయంతో వున్నదని అన్నారు.

అలీనదేశాల సమైక్యత: ఇందిర, టిటోల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 27— ప్రస్తుత అసంతృప్త పరిస్థితులలో అలీన దేశాల సమైక్యత కాపాడడం అత్యంత ప్రధానమని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటోలు నేడు ఉద్ఘాటించారు.

అలీనరాష్ట్రాల సమైక్యతను విచ్ఛిన్నం చేయడానికి కొన్ని రాజ్యాలు ప్రయత్నిస్తున్నట్టు వారు అభిప్రాయపడ్డారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటోలు నేడు రాష్ట్రపతి భవన్‌లో 60 నిమిషాలపేపు చర్చలు జరిపారు.

ఆర్థికరంగంలో దీర్ఘకాలిక ప్రాతిపదికపై సహకారాన్ని విస్తృతపరచుకోవాలని కూడా నాయకులు ఉభయులు నిర్ణయించారు

రెండు దేశాల ప్రతినిధి వర్గాలవారు ద్వైపాక్షిక సంబంధాల గురించి, సానుకూల తీవ్రతరమౌతున్న ఇందనం సంక్షోభం గురించి అయిదు గంటలపాటు చర్చలు జరిపారు.

అంతకుముందు భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ యుగోస్లావియా విదేశాంగ కార్య పేకరల్ సెక్రటరీ మిలోష్ మినిక్ మూడు గంటలపాటు సమావేశమై అంతర్జాతీయ వ్యవహారాల గురించి క్షుణ్ణంగా చర్చలు జరిపారు.

విరు ఎత్తిన ఆసియాలో పరిస్థితి, మధ్యప్రాచ్య రంగంలో వేసిన ఉపసంహరణ, ఇండోచైనా, యూరోపియన్ భద్రతా సమావేశం వలితాంతో సహా అంతర్జాతీయ పరిస్థితి గురించి చర్చించారు.

లుసాకా సమావేశంలో ఏర్పడిన అలీన రాజ్యాల బ్యూరోను పునరుజ్జీవింప చేయడం గురించి కూడా వీరు చర్చించారు. అలీన దేశాల మంత్రుల స్థాయి సమావేశం ఏర్పాటుకు దారితీసే విధంగా సన్నాహక కృషి జరపవలసిన అవసరత గురించి కూడా రెండు దేశాల ప్రతినిధివర్గాలవారు చర్చలు జరిపారు.

1976 లోపుగా అలీన రాజ్యాల సమావేశం జరిగే అవకాశాలు లేవని ఇండియా, యుగోస్లావియాల ప్రతినిధి వర్గాల మధ్య చర్చలలో స్పష్టమైనది.

పుదుచ్చేరి ఎన్నికలలో 26 స్థానాలకు డి. ఎం. కె. పోటీ

మద్రాసు జనవరి 27— పుదుచ్చేరి శాసనసభలో గల 30 స్థానాలకు ఫిబ్రవరి 24 న జరుగనున్న ఎన్నికలలో డి ఎం.కె 26 సీట్లకు పోటీ చేస్తున్నది వెలుగు నియోజక వర్గాలలో ఇండి పెండెంట్లను నపరిస్తున్నది.

నలుగురు అభ్యర్థులుగల నాలుగవ జాబితాను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ నేడు ప్రకటించారు

పుదుచ్చేరి పార్లమెంటరీ నియోజక వర్గానికి కూడా డి. ఎం కె పోటీచేస్తున్నది

పాట్నాలో లాఠీచార్జి: బాష్పవాయుప్రయోగం

పాట్నా, జనవరి 27— రాజేంద్రనగర్‌లో గత రాత్రి ప్రభుత్వ రంగశాల ప్రారంభోత్సవం సందర్భంగా దౌర్జన్యంగా లోపలప్రవేశించడానికి ప్రయత్నించిన యువకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగం చేశారు. తరువాత లాఠీచార్జీ జరిపారు.

జనసమూహం హింసపై రాళ్ళు విసిరి అడ్డాలు, గేట్లు పగలగొట్టారు. సుమారు పది వాహనాలు ధ్వంసంచేశారు.

రాళ్ళు రువ్విన సంఘటనలో ఆరుగురు పోలీసులకు గాయాలు తగిలినవి

ఫ్రెంచ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓటమి

పారిస్, జనవరి 27 — ప్రభుత్వంపై నేషనల్ అసెంబ్లీలో అతిపాత పక్షం ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానం ఓడిపోయింది

ఈ తీర్మానంపై ఓర్పుకు నేషనల్ అసెంబ్లీ అసాధారణ సమావేశం జరిపింది.

తీర్మానానికి అనుకూలంగా 208 ఓట్లు, ప్రతికూలంగా 282 ఓట్లు లభించడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 28—జమ్ము-కాశ్మీర్ సమస్యపై తమ దేశం వైఖరిని పాకిస్తాన్ మంత్రి అర్షీద్ హసన్‌ఖాన్ నిన్న మరొక పార్టీ వివరించారు

అజాద్ కాశ్మీర్ పీపుల్స్‌పార్టీ సమన్వయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం కావాలన్న సమస్యపై పాకిస్తాన్ వైఖరిలో మార్పు వుండదని, కాశ్మీర్ ప్రజల పోరాటాన్ని బలపరుస్తుందని ఆయన అన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ జనవరి 21 వ తేదీన మాట్లాడుతూ, వ్యవసాయదారులు కొత్తగా తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న మన దేశంలో వ్యవసాయాన్ని ఆధునికమైన, లాభదాయకమైన వృత్తిగా చేయడం సాధ్యపడగలదని వివరించినట్టు కోయంబత్తూరు వార్త.

(1 వ పేజీ తరువాయి)

కొన్ని పట్టణాలకు మాత్రమే పరిమితమై వున్నవని. వాటిని ధృఢ సంకల్పంతో అదుపులో పెట్టవచ్చునని ఆ సంఘం అభిప్రాయపడింది.

గుజరాత్‌కు తరలించిన ఆహారధాన్యాలు, ముతక ధాన్యాలు సరఫరాచేయాలని కూడా రాజకీయ వ్యవహారాల సంఘం నిర్ణయించింది

పంజాబ్, హరియానా, ఉత్తరప్రదేశ్‌ల నుంచి ఆహారధాన్యాలు సరఫరాకు గుజరాత్ ఎక్కువ వెల్లించవలసి వచ్చినప్పటికి, దాని వల్ల గుజరాత్‌లో పరిస్థితి మెరుగుపడగలదని భావిస్తున్నారు.

సిరిమావో బొంబాయి రాక

బొంబాయి, జనవరి 28— శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే టి మధ్యాహ్నం భోపాల్‌నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు.

ఆమెకు విమానాశ్రయంలో గవర్నర్ అలియావర్ జంగ్, ముఖ్యమంత్రి శ్రీ వి పి. నాయక్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా జనవరి 24వ తేదీన మాట్లాడుతూ, తమ సేనలు ఎంతగానో కోరుతున్న సైన్యంలో చేరవలసిందిగా వైద్య పట్టభద్రులకు విజ్ఞప్తి చేసినట్టు మద్రాసు వార్త.

నాంఫెన్‌పై గెరిల్లాల దాడి

నాంఫెన్, జనవరి 27— నాంఫెన్‌పై గత రాత్రి ప్రభుత్వ వ్యతిరేక దళాలు జరిపిన రాకెట్ దాడిలో 30 మంది మరణించినట్టు, 70 మందికి గాయాలు తగిలినట్టు సైనిక కార్యాలయం ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఈ కాల్పుల సందర్భంగా తూటాలు ప్రెసిడెంట్ లోన్‌నోల్ గృహం సమీప ప్రాంతంలో పడినట్టు తెలుస్తున్నది

ప్రెసిడెంట్ ఇంటి ఆవరణలో కూడా తూటాలు పడినవని, లోపలికి కూడా తగిలినవని తెలుస్తున్నది. అయితే నష్టం వివరాలు తెలియవు

లోన్‌నోల్ ఆ సమయంలో ఇంటిలోనే వున్నారు. అయితే లోపలంచుట్టు పెద్దఎత్తున రక్షణ ఏర్పాటు చేశారని సైనిక వర్గాల ద్వారా తెలుస్తున్నది.

గాయపడినవారు ఎటువంటి వారు అనేది ఇంకా వైద్య సహాయం లేకుండా ఎడివున్నారు.

"కొత్త పరిశ్రమలు నెలకొల్పాలి"

వరంగల్ సభలో మంత్రి శ్రీ పి. బసిరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్, జనవరి 28— రాష్ట్రంలో ఆర్థిక ప్రగతికి కొత్త పరిశ్రమలను నెలకొల్పే నిమిత్తం పంపిణీలు ముందుకు రావాలని మంత్రి శ్రీ పి. బసిరెడ్డి వరంగల్ పారిశ్రామిక వాటికవద్ద క్రాస్ సెన్‌రోడ్ భవనానికి శంకుస్థాపనచేస్తూ పిలుపునిచ్చారు.

సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. జనార్దనరెడ్డి అధ్యక్షత వహించారు.

వరంగల్ పెనుకబడిన జిల్లా కనుక ఇక్కడ మరిన్ని పరిశ్రమల స్థాపన అవసరమని శ్రీ బసిరెడ్డి సూచించారు వరంగల్‌లో సిటి సెక్టరు అమలుకు ప్రభుత్వం తర్జనభర్జన గైకొంటుందని ఆయన అన్నారు

రాష్ట్ర ప్రజలు విభేదాలను పక్కనపెట్టి అభివృద్ధికి సమైక్య కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కొంతమంది పారిశ్రామికవేత్తలు వస్తువులు తయారుచేయకుండానే ముడిపదార్థాలు అమ్ముతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు

మొదట లఘు పరిశ్రమల అభివృద్ధిసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. శ్రీనివాసరావు స్వాగతం చెప్పారు. వరంగల్‌లో క్రొత్త క్రాఫ్ట్ నిమిత్తం 56 షెడ్స్ నిర్మిస్తున్నట్టు ఆయన చెప్పారు శ్రీ వెణుగోపాలరావు కూడా ప్రసంగించారు. శ్రీ పాండురంగం వందన సమర్పణ చేశారు

"సప్తగిరి సంగీత విద్వన్మణి"

శ్రీ చెంబైకి తిరుపతిలో బిరుద ప్రదానం

తిరుపతి జనవరి 28—ప్రముఖ సంగీత విద్వాంసులు "వర్మదూషణ" శ్రీ చెంబై వైద్యనాథ భాగవతార్‌కు శ్రీ వేంకటేశ్వర త్యాగరాజన్యాసి ఉత్సవ సంఘం ఇటీవల సన్మానం జరిపింది శ్రీ చెంబైకి "సప్తగిరి సంగీత విద్వన్మణి" బిరుదు ప్రదానం రిజిగింది.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఉత్సవ సంఘం అధ్యక్షులు అయిన శ్రీ ఎస్ వి. సుబ్రహ్మణ్యం, దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ అన్నారావు ప్రసంగించారు.

శ్రీ పి. మునిరెడ్డి వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో దొంగ అరెస్టు

16 వేల విలువగల వస్తువులు నగల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28— హైదరాబాద్ పోలీసులు రత్నం అనే అతనిని అరెస్టు చేసి, దొంగవస్తువులు, నగలు సుమారు 16805 రూపాయల మేరకు విలువగలవి స్వాధీనం చేసుకున్నారు.

ఇక్కడకు సమీపంలోని నరోర్‌నగర్ పోలీసు స్టేషన్ ప్రాంతంలోని చింతలకుంట గ్రామంలో పేర్ ఉస్మాన్ దుగ్గర వాకిలుగా రత్నం ఎనిచేస్తూ గత డిసెంబరు 22 న యజమానికి చెందిన ఆస్తిని దొంగిలించి కేరళలోని తన వ్యవస్థలానికి పారిపోయాడు.

ఆహార కల్తీ నిరోధానికి శ్రీ గోవిందసింగ్ సూచనలు

హైదరాబాద్, జనవరి 28—హైదరాబాద్ ఫుడ్ వాలంటరీ సంఘం ప్రజారోగ్య పరిస్థితిని అభివృద్ధిచేయడంద్వారా ఆహార కల్తీ నిరోధ చట్టాన్ని బిగువుగా అమలుజరపాలని కార్మికసమంత్రి శ్రీ టి గోవిందసింగ్ విజ్ఞప్తిచేశారు.

ఫుడ్ వాలంటరీ సంఘం ప్రత్యేకాదికారికి, ఆరోగ్యమంత్రి శ్రీ వెంకటరాజులకు ఒక ఎత్తకాన్ని అయన సమర్పిస్తూ, ఆహారంలో కల్తీని తనిఖీచేసే బాధ్యతలను శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించాలని కోరారు.

ఎక్కి శానిటరీ ఇన్‌స్పెక్టరు, ఫుడ్ ఇన్‌స్పెక్టరు తరచుగా నమూనాలు తీసుకొని, తనిఖీచేయాలని ఆయన సూచించారు.

దక్షిణ బొంబాయిలో ప్రదర్శకులపై లాఠీఛార్జి

బొంబాయి, జనవరి 28—నేటి ఉదయం దక్షిణ బొంబాయిలోని సిటీ పోలీసు కమిషనర్ కార్యాలయంవద్ద ప్రదర్శన జరిపిన హాకర్స్‌పై పోలీసులు లాఠీఛార్జి జరిపారు.

కడచిన శుక్రవారంనాడు పోర్టు ప్రాంతం అల్లర్లకు బాధ్యులైన శివసేనకార్యకర్తలను అరెస్టు చేయాలని ప్రదర్శకులు కోరారు

పోలీసులపై రాళ్ళు రువ్వగా లాఠీఛార్జి జరపవలసి వచ్చిందని పోలీసులు అన్నారు.

లాఠీఛార్జిలో కనీసం 150 మంది గాయపడ్డారు.

ప్రదర్శకులు కొన్ని దుకాణాలను లూటీ చేశారు.

సికింద్రాబాదులో యువకుని హత్య

పోలీసులచే ఒకరి అరెస్టు

హైదరాబాద్, జనవరి 28—మాటామంతి పల్లవించిన తగాదా ఒకరి హత్యకు దారితీసిన సంఘటన మొన్నసాయంత్రం సికిందరాబాద్ రెజిమెంటల్‌బజారులో జరిగింది

శ్రీ ఇ పి. జార్జి అనే యువకుడు మరి ముగురు కలిసి, జి. ఇ. అప్పారావు అనే మరొక యువకుడిని కత్తితో పొడవగా, అతడు గాంధి ఆస్పత్రిలో మృతి చెందినట్టు తెలుస్తున్నది.

ప్రధాన నిందితుడు శ్రీ ఇ. పి. జార్జిని పోలీసులు అరెస్టుచేశారు

అయిదవ ప్రణాళికలో మార్పులు

ప్లానింగ్ కమిషన్ సభ్యుని వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 28— ఇటీవల పెట్రోల్ సంక్షోభం దృష్టిలో వుంచుకుని, అయిదవ ప్రణాళికలో మార్పులు చేయనున్నట్టు తెలుస్తున్నది

దేశంలోని ప్రకృతివనరులను పిలైనంత హెచ్చుగా వినియోగించడంద్వారా సమృద్ధమైన పొదుపుతోకూడిన ఇంధనం వనరులను రూపొందించవచ్చునట్టు ప్లానింగ్ కమిషనర్ శ్రీ ఎం. ఎస్. పాఠక్ చెప్పారు

పరిశ్రమలు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ తరగతులను ప్రోత్సహిస్తూ స్వావలంబన, ఆర్థికప్రగతి సాధించడానికి వీలుగా మార్పులు జరుగుతాయని చెప్పారు

పారాసెల్ దీవుల సమస్యపై సైగాన్ ఫిర్యాదు తిరస్కృతి

న్యూయార్క్, జనవరి 27—పారాసెల్ దీవుల విషయంపై చైనాకు వ్యతిరేకంగా దక్షిణ వియత్నాం చేసిన పిర్యాదు మరొక భద్రతాసంఘం అధ్యక్షులు కోస్టారికా విదేశాంగ మంత్రి గొండాల్ ఫానికో తిరస్కరించారు.

సమావేశం ఏర్పాటుకు తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనట్టు ఆయన విలేకరులతో చెప్పారు.

రాష్ట్రంలో 300 పరిశ్రమల లైసెన్సుల రద్దు: మంత్రి బసిరెడ్డి వెల్లడి

వరంగల్లు, జనవరి 28— కేటాయించిన ముడి సరుకుల కోటాను దుర్వినియోగం చేసినందుకు 300 పరిశ్రమలకు ఇచ్చిన లైసెన్సులను రద్దుచేసినట్టు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బసిరెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు

ఒక జిల్లాలో 50 లైసెన్సులు, మరొక జిల్లాలో 70 లైసెన్సులను కూడా రద్దు చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఆయన ఇక్కడ క్రాఫ్ట్సుమన్ గిల్డ్ భవనానికి శంకుస్థాపనచేస్తూ అలా అన్నారు.

పరిశ్రమలు నెలకొల్పడానికి పెట్టిన దరఖాస్తులను పరిష్కరించే నిర్ణయం పత్యేకమే గైకొనేదానికి జిల్లా స్థాయిలో కమిటీలు వేయడానికి ప్రభుత్వం ప్రతిపాదించిందని. దరఖాస్తులపై నిర్ణయం గైకొనడానికి నెలరోజులకుమించి సమయం తీసుకొనే అధికారులపై చర్య

నర్సాపురం మునిసిపాలిటీ

హెచ్చరిక

శ్రీ అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమునకు వెళ్ళగోరు యాత్రికులు కలరా నిరోధక మాది మందు వేయించుకొని సర్టిఫికెట్లు పొంది యాత్ర చేయవలెను. అట్లు కావివారికి నర్సాపురంలో కలరా మాది మందు వేయు బడునని హెచ్చరింపడమైనది.

యస్. యస్. రామకృష్ణారావు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
నర్సాపురం మునిసిపాలిటీ

నర్సాపురం
24-1-74

అ మే జిం గ్ పో టీ

ఎంట్రీ ఫీజు లేదు—మీరు బహుమతి గెలుపొందగలరు.

9	12	15	14
16	13	10	11
18	19	8	5
7	6	17	20

50 మొత్తంగలనమూనా.

మొదటి బహుమతి: ఒక స్కూటర్ వెస్పా లేక ఆర్విన్ రిఫ్రిజిరేటర్ లేక టెలివిజన్ సెట్టు. రెండవబహుమతి: ఒక టేపు రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమెరా. మూడవ బహుమతి: (100) టోషిబా జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్స్. ధర: రు. 275/-లో సగం ధర. ప్రతి కుటుంబమునకు కావలసిన జీవిత కాలపు బహుమతి.

6 (ఆరు) నుంచి 21 (ఇరువది ఒకటి) వరకు గల అంకెలను పై భాగములో నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తము 54 (ఎనిమిదిడుగు)వచ్చునట్లు ఒక అంకెను ఒకసారిమాత్రమే ఉపయోగించి పూరింపవలెను.

ఆఖరి పోస్టింగ్‌తేదీ: 25-2-74 ఫలితం తేదీ: 27-2-74

పోటీకి నిబంధనలు · (1) ఎమోటర్ల తీర్మానము భాయ్యమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీలయొక్క సక్రమమును అఫీషియల్ సొల్యూషన్‌తో సరిపోల్చి జాగ్రత్తగా చూడబడును. సగదుగా ఏ బహుమతి ఇవ్వబడదు. (3) మొదటి బహుమతి: (1) అఫీషియల్ సొల్యూషన్‌లో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (4) రెండవ బహుమతి (1) పై మూడు అడ్డగదులు సమానముగా వున్నదానికి ఇవ్వబడును (5) మూడవ బహుమతి. (100) మా అఫీషియల్ సొల్యూషన్‌తో ఏ పద్ధతితోనైనా సమానముగావున్నదానికి ఇవ్వబడును (6) గెలుపొందినవారు పదిరు బహుమతులు పొందుటకు పోటీపడి. ప్యాకింగ్. లైసెన్స్ ఫీజు చెల్లించవలయును. (7) ఎక్స్‌ప్రెస్ డెలివరీలో ఫలితములు ఎంపుటకు 40 పై॥ స్టాంపులు పంపాలి (8) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (9) కటింగ్ లేక నిబంధనల కాపీని దివ్యత్తులో ఉపయోగారం దంచుకోండి. (10) ఆఖరి క్లోజింగ్ తేదీ మార్చే హక్కు ప్రమోటరు రిజర్వుచేసుకొనివున్నారు.

MAHARAJA SALES (AJV-54) P. O. Box No. 1814, Delhi-6.

కంకిపాడు పంచాయతీ సమితి

టెండరు నోటీసు

నెం 4/73-74 తి 22-1-74

దిగువ పనికి సీల్డు టెండర్లు కృష్ణా జిల్లా పరిషత్ రిజిష్టరు కంట్రాక్టర్ల నుంచి కంకిపాడు పంచాయతీ సమితి డాక్టు డెవలప్‌మెంటు ఆఫీసరుగారి సమితి ఆఫీసులో ది 12-2-1974 నా॥ 4-00 గం.ల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4-30 గం.లకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు ది. 1-2-74 నుండి 8-2-74 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో తీసుకొనబడును టెండరు షెడ్యూలు ఖరీదు నిజయవాడ గవర్నరుపేటలో వి. పబ్ ప్రెజరీలో గాని, స్టేట్ బ్యాంకులో గాని, కంకిపాడు పంచాయతీ సమితి జనరల్ నిధులకు మరియు సేల్సుటాక్సు అకౌంటుకు జమకట్టి చలానాతో దరఖాస్తు దాఖలు చేయవలెను. టెండరు డాక్యుమెంటులు ది 11-2-74 తేదీ వరకు యివ్వబడును టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు టాక్సు లేనట్లు పరిపక్వత జతపరచవలెను.

ఆమోదించిన టెండరుదారు అదనముగా రు 450/- డిపాజిటు కట్టవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో మేనేజరు నుండి తెలుసుకొనవచ్చును.

తోట్లవల్లూరు గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రముయొక్క ముఖ్యభాగముల నిర్మాణము

ఎస్టిమేటు మొత్తము	రు 18,000/-
పని పూర్తిచేయవలసిన కాలము	ఆరు నెలలు
కంట్రాక్టు స్వభావము	ఎల్ ఎస్.
బయానా సొమ్ము డిపాజిటు	రు. 450/-
టెండరు షెడ్యూలు ఖరీదు	రు. 10/-
సేల్సుటాక్సు	0-35 పై.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
కంకిపాడు.

మూడివీడు గ్రామ పంచాయతీ కార్యాలయము

టెండరు నోటీసు

Roc. No. 25/74 A3 25-1-74

కృష్ణా జిల్లా మూడివీడు పంచాయతీకిగాను 1973-74 సంవత్సరమునకుగాను కావలసిన ఈ దిగువ అయితములకు ది 11.2.74న తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఇయిములో రాబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేసుకొను వారు ముందుగా ధరావతు సొమ్ము చెల్లించి. టెండరు కండిషనులకు లోబడి టెండర్లు దాఖలు చేసుకొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ నెం.	వివరము	ధరావతు సొమ్ము
1.	1973-74 సంవత్సరమునకు స్లేషనరీ సప్లయిచేయుట	రు. 100/-
2.	1973-74 సంవత్సరమునకు ఎట్లర్ హెల్తు ఆర్టికల్సు సప్లయి చేయుట	రు 100/-
3.	250 V 40 W ట్రూ- బల్బులు. 4' ట్యూబులైటు 80 W·M V· లాంపులు 400 W·MV లాంపులు సప్లయిచేయుట	రు. 200/-
4.	యూనిఫారము విమిత్తం బిన్నీ కాకీ డ్రిల్లు పేంటీ. చేనేతచీరలు. టుండ్లు సప్లయిచేయుట	రు. 200/-
5.	టివియల్సుకు చెప్పుల జతలు సప్లయిచేయుట	రు 20/-
6.	D. T. 28 H. P గల రిక్షా ట్రాక్టరుకు వెనుక టైర్లు, ట్యూబులతోసహా (11×38) గలవి సప్లయి చేయుట.	రు. 250/-

1974-75 సంవత్సరమునకు వసూలుచేసిన మోటారు స్టాండు హాపులు బస్సుల్ పాటు బండ లారీ స్టాండుల వగైరా ఆదాయం వసూలు చేసుకొనుటకుగాను ది 12-2-74 వ తేదీన 2.00 గంటల నుండి గ్రామ పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగ వేలము జరుపబడుచు గాన పాటలో పాల్గొనువారు అందుకు నిర్ణయించిన ధరావతు సొమ్ము చెల్లించి వరతులకు లోబడి పాటలో పాల్గొనవచ్చును.

(సం) యం. సూర్యనారాయణమూర్తి, B. A.
కార్యనిర్వాహణాధికారి
మూ డి వీ డు.

ఒక్కరోజులో లక్షకుపైగా మునిసిపల్ పన్నుల వసూలు

నిజామాబాద్‌లో అధికారుల కృషి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

నిజామాబాద్, జనవరి 28—పురపాలక సంఘం అధికారులు కొత్తగా వచ్చిన కమిషనరు, స్పెషల్ ఆఫీసరు శ్రీ శేషప్రసాద్ ఆధ్వర్యాన అతిచురుకుగా మునిసిపల్ పన్నుల వసూళ్ళలో నిమగ్నులయారు.

ఎదవ తేదీన, 22 వ తేదీన జరిపిన ప్రత్యేక కృషిలో రు. 1 04 132-38 లు. రు. 1 06 206-70లు వసూలు చేసి కడాపూబాద్ పురపాలక సంఘం చరిత్రలో నూతన అధ్యాయాన్ని సృష్టించారు.

కడచిన సవంబరు 12 వతేదీన శ్రీ శేషప్రసాద్ బాధ్యతలు పుచ్చుకొనక పూర్వం రు. 1 82 989-60 లు వసూలు కాగా అప్పటి నుంచి ఇప్పటి వరకు రు. 6 76 649-67 లను వసూలు చేశారు

ఇప్పటివరకు ఆగిపోయివున్న పెద్ద నిర్మాణ కార్యక్రమాలను కూడా కమిషనర్ చేపట్టారు. వాటిని త్వరలోనే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారు.

బకాయిల వసూళ్లు

నిజామాబాద్, జనవరి 28— జిల్లాలో రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ఇప్పటివరకు రు. 75 లక్షల బకాయిలను వసూలుచేశారని జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. పెంటయ్య వెల్లడించారు.

ధాన్యం జప్తు

నిజామాబాద్, జనవరి 28—ఇటీవల జిల్లాలో ప్రారంభించిన పోలీస్ చెక్‌పోస్టులు మోబైల్‌స్క్వాడ్ సహాయంతో పోలీసు విజిలెన్సు, సివిల్ సప్లయిస్ అధికారులు రు 44 వేల విలువైన 357 క్వింటాల్స్ ధాన్యాన్ని జప్తుచేసి, 70 మందిని అరెస్టుచేసి కేసులను నమోదు చేశారు.

విద్యుచ్ఛక్తి కొరత

నిజామాబాద్, జనవరి 28— పట్టణంలో సరఫరా చేస్తున్న విద్యుచ్ఛక్తి లోడ్ తగ్గడంవలన స్థానిక "ఎస్సారే" యంత్రాలు పనిచేయడానికి అంతరాయం కలుగుతున్నది

ప్రభుత్వం అనుమతితో "ఎస్సారే" పోలోను తీయడం మానివేశారు.

గత పక్షం రోజుల నుంచి పవర్‌లోడ్ తక్కువగా వుంటున్నదని అంటున్నారు.

డ్రయివర్ల సంఘం

నిజామాబాద్, జనవరి 28— ప్రభుత్వం డ్రయివర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది రాష్ట్ర సమాఖ్య ప్రెసిడెంటు శ్రీ కె. ఎం. రసూల్ అధ్యక్షత వహించారు. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ డి. రాములు - అధ్యక్షులు. శ్రీ వెంకటి- ఉపాధ్యక్షులు. శ్రీ జి. గంగారామ్-ప్రధాన కార్యదర్శి. శ్రీ ఎస్. పి. జేమ్స్-సంయుక్త కార్యదర్శి. శ్రీ ఎస్. కె గని-కోశాధికారి

శ్రీయుతులు బి. బాలయ్య. లింగం. అజామొయినుద్దీన్, అర్. జి వెంకటేశం— ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీ వాయన్న— పబ్లిసిటీ సెక్రటరీ.

నెల్లూరు జిల్లాలో 14 వేల ఎకరాలలో రెండవ పంట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు జనవరి 28 — నెల్లూరు జిల్లాలో కొవ్వూరు కాలువకు కలిగిరి రిజర్వాయర్, నెల్లూరు చెరువు, పర్వేఎల్లి రిజర్వాయర్‌ల క్రింద 14 308 ఎకరాలలో రెండవ పంట వేయడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ కె ఓబయ్య చెప్పారు.

నిదు సక్రమంగా పరవరా జరిగి అందరికి అందేట్టు చూడడానికి గ్రామ పంచాయతీలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

సమస్యలను అయినా, ఫిర్యాదులను అయినా రెవిన్యూ అధికారులకు నివేదించాలని ఆయన కోరారు.

అంతకుముందు కొవ్వూరు, నెల్లూరులలో సభలు ఏర్పాటు చేశారు.

కలిగిరి రిజర్వాయర్ క్రింద నీటి పారుదల సమస్యలను గురించి కలెక్టర్ వివరించారు.

కోట పంచాయతీ సమితి కార్యకలాపాలు

కోట పంచాయతీ సమితి కార్యకలాపాలను సమీక్షిస్తూ, పన్నెండువర్గాల సంక్షేమ కార్యక్రమం అమలు జరపడంలో శీఘ్రగతిని కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు సూచించారు

ఎదుపుల సరఫరా, ఋణాల మంజూరు విషయమై జరిగిన కృషిపట్ల కలెక్టర్ సంతోషం వెల్లడించారు.

గెజిటెడ్ అధికారుల కార్యవర్గం

రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం నెల్లూరు విభాగం కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

శ్రీ పి కామేశ్వరరావు అధ్యక్షులు. శ్రీ జి. రఘురాం ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎస్. స్వామి కార్యదర్శి. శ్రీ టి. సుబ్బారావు కోశాధికారిగా ఎన్నికయారు

రిపబ్లిక్ దినోత్సవం

మొన్న ఇక్కడ రిపబ్లిక్ దినోత్సవాలు ఆకర్షణీయంగా జరిగినవి.

పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌వద్ద జిల్లా కలెక్టర్ శ్రీ ఓబయ్య గౌరవ వందనం స్వీకరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం ఇంకా సాధించవలసి వున్నదని ఆయన తమ ఉపన్యాసంలో చెప్పారు.

జనాధా లెక్కల సేకరణ కార్యక్రమంలో కృషికి హుజూరు కిరస్తానీదారు శ్రీ వి. వెంకటేశ్వర్లుకు ప్రశంస పత్రం, అర్హత పత్రం అందజేశారు.

వృక్షనగర్ రజకకాలనీ

దాపల్లు సదుపాయ నిర్మాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 28— జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య దాపల్లు సదుపాయ వృక్షనగర్ రజకకాలనీ మొన్న ప్రారంభిస్తూ ప్రతి ఒకరు కుటీర పరిశ్రమలను ప్రారంభించవలెనన్నారు.

పేదరికపురానికి చెందిన వారికి 150 ఎకరాలు కేటాయించడం జరిగినదని. లిఫ్టు ఇరిగేషన్ పంపింగ్ పని పాడ వారికి ఇస్తున్నామని ఆయన అన్నారు.

గ్రామ పునర్నిర్మాణ సంస్థ ఆధ్వర్యాన నిర్మించిన ఈ వృక్షనగర్ కాలనీ మాడవది.

30 ఇండ్లవలన 69 కుటుంబాలకు నివాసం ఏర్పడుతుంది. ఇంతకుముందు నిర్మించిన రెండు కాలనీలవలన ఆ 60 ఇండ్లలో 192 కుటుంబాలకు నివాసం ఏర్పడినది.

గ్రామ పునర్నిర్మాణ సంస్థ ముఖ్య ప్రతినిధి ఫాదర్ పిచే మాట్లాడారు.

బహిరంగ వేలము

ఆంధ్ర ప్రభుత్వము వారి ఆదేశానుసారముగా పౌర సరఫరాల మరియు విద్యుగము వారి కార్యాలయములో ఉపయోగించబడిన ADX 4303 కారును జీపు (1965 తయారు. మోడలు మహీంద్ర-మహీంద్ర) నెల్లూరులో. పౌర సరఫరా మరియు విద్యుగపు పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు తదు వారి సమక్షమున తేదీ 17-2-74 ఉదయం 11-00 గంటల నుండి బహిరంగముగా వేలము వేయబడును. ఈ జీపుమీద్కు వివరములు పోలీసు సూపరింటెండెంటు విజిలెన్సు సెల్లు హిమాయత్‌నగరు, హైద్రాబాదు 500029 కార్యాలయమువద్ద వ్యక్తిగతముగా గాని లేక తగిన తపాలా బిళ్ళలుగల కవరును పంపిగాని పొందవచ్చును.

(సం) ఎస్. చంద్రశేఖరన్,
సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు.
విజిలెన్సు సెల్లు, హిమాయత్‌నగరు.
హైదరాబాదు

Literoof ధరల మార్పు

ఆస్ఫాల్ట్ మరియు ఫెల్టెన్ మూవె మొదలగు మొదటి పదార్థముల ధరలు పెరుగుటవల్ల లైటరూఫ్ ఆస్ఫాల్టిక్ రూఫింగ్‌షీట్ల ధరలు 1974 జనవరి 13 నుండి ఈ క్రింది విధంగా మార్చవలసిన అవసరం ఏర్పడినందుకు విచారిస్తున్నాం.

సాదా: రు. 6/- ఒక షీట్, డీలక్స్: రు. 7/- ఒక షీట్,
సూపర్ డీలక్స్: రు. 8/- ఒక షీట్, పన్నులు అదనం.



★ మెత్తనిది, సగలనిది
★ పుడుగు పట్టదు. ఎండవానలకు పాడవదు.
★ వేసవి కాలంలో చల్లదనాన్ని చలికాలంలో వెచ్చదనాన్ని ఇస్తుంది.
★ ఎక్కువకాలం మన్నుతుంది. చౌకగా దొరుకుతుంది.

లైటరూఫ్-ఆస్ఫాల్టిక్ రూఫింగ్స్ తయారుచేసే మొట్టమొదటి సంస్థ.

తయారు చేయువారు: **లైట్ రూఫింగ్స్ లిమిటెడ్,**
(విదేశ సాంకేతిక సహకారంతో ఉత్పత్తిచేసే ఒకే ఒక సంస్థ)
6, కస్తూరిరంగఅయ్యంగార్ రోడ్, మద్రాసు-600018. ఫోన్: 74904/74905

పంపిణీదారులు: **బాలాజీ అండ్ కంపెనీ,** పెద్దిశెట్టివారి స్ట్రీట్,
గవర్నరుపేట, విజయవాడ-520002. ఫోన్: 74979/74110.

లేనిచోట్ల స్టాకిస్టులు కావాలి.

BEACON

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్

పి. డబ్ల్యు. డి., టి. బి. పి. హెచ్. యల్. సి. సర్కిల్, అనంతపురం.

చిట్ టెండరు నోటీసు

నెం. 171/M తేదీ 15-1-74

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకుగాను విడి విడిగా సీలువేసిన టెండర్లు లండ్‌సమ్‌గా రిజిస్టర్ కంట్రాక్టర్ల నుంచి (జి. ఓ. యం.యస్. నెం. 1077, తేదీ 10-7-1967 ప్రకారము రిజిస్టరు అయినవారు) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్ల్యు.డి టి బి పి.హెచ్.ఎల్ సి. సర్కిల్, అనంతపురం వారిచే 23-2-74 తేదీ మధ్యాహ్నం గం. 3-00ల వరకు తీసుకోబడును.

వ నెం.	పని యొక్క పరము	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రూపాయలలో	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	టెండరు షెడ్యూలు ఖరీదు మరియు ఎర్నెస్టుమనీ డిపాజిట్ నోటిలో తెలియపరచిన హెడ్‌కు ఎవరి పేర జమ చేయవలసినది ఆ అధికారి పేరు	టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది	షెడ్యూళ్ల ఏ తేదీ నుంచి సప్లయి చేయునది	పని పూర్తి చేయుటకు గడువు	టెండరు పెట్టుకొనేందుకు అర్హతకల కంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9
1.	ఆలూరు సబ్-బ్రాంచి కెనాల్ కి. మీ 16.000 నుంచి కి మీ 17.000 వరకుగల రీచ్‌లో ఎర్త్‌వర్కింగ్ మరియు ఎంబాంక్‌మెంట్ పార్కింగ్	రు. 5 000/-	రు 20-00	ఎగిక్యూటివ్ ఇంజనీర్. పి. డబ్ల్యు డి గుంతకల్ బ్రాంచి కెనాల్ డివిజన్. గుంతకల్	14-2-74	18-2-74 నుంచి 19-2-74	6 మాసములు	క్లాసు I II మరియు III సివిల్ కంట్రాక్టర్లు.

2) టెండరు 23-2-74 తేదీ మధ్యాహ్నం గం. 3.15 ల నుండి అప్పటికి హాజరు అయిన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో తెరువబడును

3) టెండరు షెడ్యూలు ఖరీదు "P.W. III Other Remittances" అక్కౌంట్‌కు ఎగిక్యూటివ్ ఇంజనీర్. పి డబ్ల్యు డి. గుంతకల్ బ్రాంచి కెనాల్ డివిజన్. గుంతకల్ పోను వారి పేర చెల్లించి. అందుమీదట పొందిన చలాను దరఖాస్తులో దాఖలుచేసి సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు డి. టి.బి.పి.హెచ్ ఎల్ పి. సర్కిలు అనంతపురం వారి కార్యాలయము నుండి పైనతెలియచేసిన కాలములో నిర్ణీత ఫారములో వున్న టెండర్లు పొందవచ్చును. టెండరు డాక్యుమెంటు ఖరీదు ఎటువంటి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు

4) టెండరుదారు తన దరఖాస్తులో ప్రత్యేకముగా కోరనిదే టెండరు డాక్యుమెంట్లు పోను ద్వారా ఎంపబడవు. పోస్టు ద్వారా పొందగోరువారు టెండరు షెడ్యూలు ఖరీదుతో పాటు రు. 4-00 (నాలుగు రూపాయలు మాత్రము) అదనంగా చెల్లించాలి. టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడినప్పుడు ఆలస్యముగా అందినను లేదా పోయినను దిగువ సంతకందారు ఎటువంటి బాధ్యత వహించరు

5) పైన తెలియపర్చబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ Revenue Deposits" హెడ్‌కు డిపాజిట్ చేసి చలాను టెండర్లతోపాటు జతపరచి పంపాలి. కాలము 5లో పేర్కొన్న దాటికి ఎగిక్యూటివ్ ఇంజనీర్. పి డబ్ల్యు డి వారి పేరి డ్రాఫ్ట్ తీసుకొని టెండరుదారు టెండరుతో జతపరచి పంపాలి.

6) టెండరుదారుడు. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు టెండర్లతోపాటు జతపరచి పంపాలి. అట్లు పంపకున్నచో టెండర్లు విచారింపబడవు.

7) ఏ కారణము చూపకుండానే పాక్షికంగానూ లేదా పూర్తిగానూ విరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్ రిజర్వు చేసుకొని వున్నారు.

8) జి. ఓ. యం ఎస్ నెం. 1077 తేది 10-7-1967 ప్రకారము కంట్రాక్టర్లుగా రిజిస్టరు అయినట్లుగా దాఖలా టెండరుదార్లు టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొనే దరఖాస్తులతోపాటు పంపాలి.

(సం) టి. నబీ సాహెబ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్. పి డబ్ల్యు డి.
టి. బి. పి. హెచ్. యల్. పి. సర్కిల్.
అనంతపురం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరీ డెవలప్‌మెంటు డిపార్టుమెంట్

టెండరు నోటీసు నెం. 33/73-74

దిగువ తెలియపరచబడిన పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు. జి. ఓ. యం ఎస్ నెం 1077 పి డబ్ల్యు డి తేదీ 10-7-67 ప్రకారము కొత్త నిబంధనల క్రింద రిజిష్టరు అయిన పి డబ్ల్యు డి కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిచెందిన సంస్థలనుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. డైరీ డెవలప్‌మెంటు డిపార్టుమెంట్ లాలాపేట. లాలాగూడ పోస్టు. హైద్రాబాద్-40 వారిచే కోరబడుచున్నవి.

వ నెం.	పని యొక్క పేరు	కంట్రాక్టు సుమారు మొత్తము	ఎర్నెస్టుమనీ డిపాజిట్	కంట్రాక్టు వర్గతి	కంట్రాక్టు అనుమతి	పని పూర్తి చేయు కాలము	వేలు టాక్సుతో సహా టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	ఎర్నెస్టుమనీ డిపాజిట్‌తో టెండరు తీసుకొనేతేది	టెండర్లు తెరచు తేదీ
1.	ఒంగోలు మిల్కు చిల్లింగ్ సెంటర్ వద్ద స్టాఫ్ క్వార్టర్లు నిర్మాణము	రు. 80.000/-	రు. 1200/-	యల్. యస్.	క్లాసు III మరియు అపైన	6 మాసములు	రు. పై. 10-30	18-2-74 తేదీ మధ్యాహ్నం గం.3-00ల వరకు	18-2-74 తేదీ మధ్యాహ్నం గం3-30లకు

2. టెండరు డాక్యుమెంటు పనులు చేయుటకుగాను. కొత్త నిబంధనల క్రింద రిజిష్టరు అయిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ యొక్క కాపీతోపాటు దరఖాస్తు దిగువ సంతకముదారుని కార్యాలయమునకు 12-2-1974 తేదీనాటికి లేదా ఆలోపుగాని అందునట్లు పంపవలయును. రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు యొక్క కాపీ దాఖలు చేయనిదే టెండరు డాక్యుమెంటు స్వీకరించబడవు. టెండరు షెడ్యూళ్ళు దిగువ సంతకముదారుని కార్యాలయము నుండి 1-2-1974 నుంచి 13-2-1974 తేదీవరకు కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా అమ్మకమునకు లభించును. టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా 8-2-1974 తేదీ వరకు పంపబడును. అందుకుగాను పోస్టేజి ఛార్జీలనుగాను ప్రతి సెటుకు రు 3/- లు అదనముగా చెల్లించాలి. షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడినప్పుడు డెలివరీ జరుగుటలో జరిగే జాప్యమునకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు

3. పైన తెలియపర్చబడిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు డ్రాఫ్టులో "U-Remittance, P W.D. III Other remittances etc" హెడ్ ఆఫ్ అక్కౌంట్‌కు ఎగిక్యూటివ్ ఇంజనీర్. డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ హైద్రాబాద్-500040 వారి పేర డిపాజిట్ చేసి అందుపరచబడిన ఒరిజినల్ చలాను. టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొనే దరఖాస్తుతోపాటు దాఖలు చేయాలి. ఎటువంటి పరిస్థితులలోనూ టెండరు షెడ్యూళ్ళ ఖరీదు వాపసు చేయబడదు.

4. పైన తెలియపరచబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ డ్రాఫ్టు లేదా బ్యాంకులో దిగువ తెలియపర్చబడిన అక్కౌంట్‌కు డిపాజిట్ చేసి ఒరిజినల్ చలాను టెండరుతోపాటు జతపరచి పంపాలి. నగదు లేదా చెక్కు అంగీకరించబడదు

Major Head: "T. Deposits and advances, part II advance not bearing interest other deposits on account of departmental and judicial deposits, civil deposits, Revenue deposits, Earnest Money deposits of contractor in favour of Executive Engineer, Dairy Development Department, Hyderabad-500040 for the work as above".

5. ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను విరాకరించు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ రిజర్వు చేసికొనియున్నారు.

6. టెండరు డిపార్టుమెంటుచే పంపిణీ చేయబడి నిర్ణీత ఫారములో వున్నది అయివుండాలి టెండరు సీలువేసిన కవరుపై పెట్టి కవరుపై "టెండరు" అని వ్రాయాలి.

7. టెండరు తీసుకొనే తేదీ అసాధారణ సెలవుదినమనుగా వచ్చినచో టెండర్లు మరుసటి రోజు మధ్యాహ్నం గం. 3-00 ల వరకు తీసుకోబడి తరిగి అదేరోజు మధ్యాహ్నం గం. 3-30 లకు తెరువబడును.

(కె. రామకృష్ణారావు)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.
డైరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్.
లాలాపేట. హైదరాబాద్-500040 ఆం.ప్రదే.

ఫిబ్రవరి 1 ఉదయం ఆటతో విడుదల



వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజను

విశాఖపట్టణం ఫారెస్టు డివిజనులో వరుగుదుక్కర కూపు ది 7-2-74 తేదీ ఉదయం 11-00 గంటల నుండి విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచేతగాని. వారి అనుమతిని ఏ ఇతర ఆఫీసరువారిచేతగాని బహిరంగముగా వేలం వేయబడును.

వివరములకై విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరువారి కార్యాలయంలోగాని దాని అనుబంధమైన రేంజి ఆఫీసులోగాని పోస్టు ద్వారా లేక స్వయంగాగాని సంప్రదించవచ్చును.

(సం) ఎస్. పాండురంగారెడ్డి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
విశాఖపట్నం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వ్యవసాయ శాఖ

వేలం నోటీసు

ఈ క్రింద పదహరింపబడిన వ్యవసాయ డిపార్టుమెంటు కోలూరు కంటెమ్ట్ ట్రాక్టరు డ్రైవరుతోసహా "వున్నది వున్నట్లుగా" తీసుకొనే పరతుపై ఈ క్రింది సంతకముదారు ఆఫీసు ప్రాంగణములో 1-3-1974 తేదీన బా॥ 2-00 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. వేలములో పాల్గొన దలచిన వారు పదరు బండిని ఆఫీసు పనిచేయు దినములలో చూచుకొనవచ్చును. ఈవేలమునకు సంబంధించిన షరతులు ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

బండి వివరములు :

"మెకానిక్ ఇంటర్ నేషనల్ షార్మలు" యం ట్రాక్టరు- 4 చక్రముల డ్రైవరుతో సహా.

(సం) యం. కోటేశ్వరరావు
వ్యవసాయ అసిస్టెంటు డైరెక్టరు.
నర్సరావుపేట.

వర్గీకృత ప్రకటనలు

రావలెను

బాపట్లలో శ్రీనివాస నర్సింగు హోంలో అనుభవమైన పద్మావతి క్లినికల్ లేబొరేటరీలో పనిచేయుటకు క్వాలిఫైడ్ టెక్నీషియన్ కావలెను. కనీసము మూడు సంవత్సరములు పనిచేయుటకు అంగీకరింపగలవారు ఈ క్రింది చిరునామాకు 10-2-74 లోగా దరఖాస్తులు పంపవలెను. సంవత్సరానికి పదిహేనాయల ఇంక్రిమెంటుతో కనీస ప్రారంభ జీతం నెలకు రు. 180/- ఇవ్వబడును.

డాక్టరీ యస్ కేశవమూర్తి,
శ్రీ-వాస నర్సింగు హోమ్,
బాపట్ల-522101.

నోటిఫికేషను

గుడివాడ మున్సిపాలిటీ
ఆర్.ఓ.సి.నెం. ఇ 2-201/74 23-1-74

ఇందుమూలమున గుడివాడ పట్టణ పౌరులకు తెలియజేయునదేమనగా గుడివాడ మున్సిపాలిటీ సరఫరా ఏరియాలోనుగాను లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను వారి పాలసీ రూ॥ 2,69 లక్షలు అప్పుగా తీసుకొనుటకు గాను మున్సిపల్ కౌన్సిలువారు తీర్మానించుచున్నారు గావున సదరు విషయమై అభ్యంతరములు వున్నయెడల ప్రకటన చేసినుండి పదిహేను దినముల లోపల గవర్నమెంటు వారికి మరియు పురపాలక సంఘమువారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది.

(సం) పి. నాగేశ్వరరావు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor :
Narla Venkateswara Rao

క్రీడాభిరామం

కామన్వెల్త్ బ్యాడ్మింటన్ మ్యాచ్‌లో భారతీయుని ఓటమి

బ్రిస్బేర్స్, జనవరి 28— కామన్వెల్త్ క్రీడలలో బ్యాడ్మింటన్ పోటీల క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో ఇండియాను చెందిన ప్రకాశ్ పదుకునే ఇంగ్లండుకు చెందిన డెరెక్ టాల్బట్ చేతిలో ఓడిపోయాడు.

15-9, 15-6 స్కోరుతో టాల్బట్ విజయం పొందుడాడు.

200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఈత పోటీలో ఆస్ట్రేలియా ఈతగాడు బ్రాడ్ కూపర్ స్వర్ణపతకం సంపాదించాడు. ఈ పోటీలో రజత కాంస్య పతకాలు కూడా ఆస్ట్రేలియాకే దక్కినవి.

పురుషుల స్ప్రింగ్‌బోర్డు డివైడింగ్ స్వర్ణపతకం ఆస్ట్రేలియా కైవసం చేసుకున్నది.

రాపిడ్ ఫైర్ పిస్టల్ షూటింగ్ పోటీలో కెనడాకు చెందిన విలియం బంగారు పతకం పొందాడు.

సైకిల్ పోటీలో కొత్త రికార్డు

కామన్వెల్తు క్రీడలలో సైకిల్ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన డాన్‌వికోల్సన్ రెండువందల మీటర్ల పందెంలో కొత్త రికార్డు నెలకొల్పాడు. ఈయన ఈ దూరాన్ని 11.26 సెకండ్లలో అధిగమించగలిగాడు.

బ్రిటిష్ కామన్వెల్త్ క్రీడలు అన్న శీర్షికలో "బ్రిటిష్" అన్న పేజీను తొలగించాలని ప్రతినిధులు నిర్ణయించారు. నైజీరియా ప్రతినిధివర్గం తీర్మాన సంప్రకారం ఈ నిర్ణయం చేశారు.

ఇండియాచే వికెట్ నష్టం లేకుండా 184 పరుగులు

కొలంబో, జనవరి 28— శ్రీ లంక క్రికెట్ జట్టుతో జరుగుతున్న అనధికార టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో నేడు నాల్గవరోజు లంచ్ వేళకు వికెట్ నష్టం లేకుండా 184 పరుగులు చేశారు

గోవాల్‌లోస్ 92 పరుగులతో, గవాస్కర్ 84 పరుగులతో బ్యాట్ చేస్తున్నారు.

శ్రీ లంక జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ అయింది

ఏలూరులో రాష్ట్ర గ్రామీణ క్రీడా పోటీలు ముగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, జనవరి 28— ఆంధ్రప్రదేశ్ గ్రామీణ క్రీడా పోటీలు మొన్న ఇక్కడ ముగిశాయి. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలతో కూడిన విశాఖపట్నం మండలం 16 సంవత్సరముల లోపు బాల, బాలికల టీములు ఛాంపియన్ షిప్‌లను రెండింటిని గెలుచుకున్నది.

82 మంది బాలికలతోసహా రాష్ట్రం నలుమూలల నుంచి 308 మంది క్రీడాకారులు, ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి. ఎస్.టి.గోదావరి జిల్లా క్రీడా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో పాల్గొన్నారు

ఉపాధ్యాయుల ప్రదానోత్సవ విధిని పైజాగ్ రేంజి. డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె వి వి సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్ ఉపాధ్యాయులు పంచి పెట్టారు.

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ జి కుమారస్వామి రెడ్డి సమర్పించిన డాక్యుమెంట్స్‌ను వచ్చే సంవత్సరం ఏలూరులో జరగాలని కోరారు.

కన్వీనర్ డాక్టర్ ఆర్. పాండురంగారావు నివేదిక సమర్పించారు

పశ్చిమ గోదావరి జిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ ఆర్. సీతారామారావు వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నం కె. జి. ఆసుపత్రిలో తీవ్రమైన నీటి కొరత

అసెంబ్లీలో ఆరోగ్యమంత్రి ఒప్పుకోలు : దాపుల త్రవ్వకం చేపట్టినట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28— విశాఖపట్నం కె జి ఆసుపత్రిలో నీటికి తీవ్రమైన కొరత వున్నదని నేడు శాసనసభలో ఆరోగ్యమంత్రి శ్రీ కోదాటి రాజమల్లు అంగీకరించారు

శ్రీ చీకటి మస్తానయ్యయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబుగా నీటి కొరత నివారణకు నాలుగుదాపులు త్రవ్వాలని తలపెట్టారని, ఒక దాపు యిప్పటికే త్రవ్వారని చెప్పాడు.

పొన్నూరు కాలేజి వ్యవహారం

నిబ్బందిలో ఎనిమిది మందిని తొలగించడంకాని, సస్పెండ్ చేయడంకాని చేసిన పొన్నూరులోని పి. టి. ఎం. కాలేజి వ్యవహారంపై కలెక్టరు నివేదికను వచ్చి వుండడానికి విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నిరాకరించారు.

కోర్టులో రిట్ పిటిషన్ వున్నందున ఆ విచారణ నివేదికను పి. ఎ. సి. ఇవ్వజాలదని అయన శ్రీ ఎస్. వెంకటరత్నం ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

కాలేజి యాజమాన్యం వైఖరిపట్ల ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి శ్రీకృష్ణ, శ్రీ ఎస్. వెంకటరత్నం విచారం వ్యక్తం చేశారు.

కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం అధికారం లేనందున ఏమీ చేయలేదని మంత్రి అనడంతో, సభ్యులు అలాంటి అధికారం వుండే బిల్లును తేవాలని గట్టిగా కోరారు.

వచ్చే సమావేశంలో ఇలాంటి బిల్లు ప్రవేశపెట్టే ప్రతిపాదన కలదని మంత్రి చెప్పారు.

మంగళగిరి రైల్వే లైనుపై ఓవర్ బ్రిడ్జి

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ తనుమోలు వెంకట్రావు శ్రీ డి. కృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ, మంగళగిరివద్ద రైల్వే లైనుపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు తయారవుతున్నాయని, నిర్మాణం త్వరలోనే ప్రారంభం కాగలదని చెప్పడింది.

విజయవాడవద్ద రెండవ రోడ్డు బ్రిడ్జి నిర్మాణాన్ని మొదట్లో తలపెట్టారని, అయితే తరువాత దీని విషయం జరిగిందని కూడా శ్రీ వెంకట్రావు తెలియజేశారు.

తణుకు చక్కెరమిల్లు ఉత్పత్తి శక్తి

రెట్టింపు చేయడానికి కేంద్రం అనుమతి

హైదరాబాద్, జనవరి 28— తణుకులోని ఆంధ్ర షుగర్స్ కంపెనీ చెరకు అదే పరిమితిని రెట్టింపు చేయడానికి కేంద్ర ఎక్సిక్యూటివ్ కమిటీ నిర్ణయించింది ప్రస్తుతం ఆ ఫ్యాక్టరీ చెరకు అదే పరిమితి రోజుకు 2500 టన్నులు.

ఆకాశవాణి

బుధవారం, జనవరి 30

విజయవాడ

మ॥ 12-05 కోటివర్షి ప్రసాదరావు: గాత్రం 2-10 కల్పలత సా॥ 6-30 తెలుగులో ప్రముఖ్ ఉపన్యాసకర్: అదవి బాపిరాజు ప్రసంగం (హిందీ) ఆర్. శ్రీధరరావు 7-15 కృష్ణాజిల్లాలో సమాజాభివృద్ధి కార్యక్రమాలు: ప్రసంగం 8-00 స్వాతంత్ర్య సమరం—కొన్ని జ్ఞాపకాలు: ప్రసంగం, సంగీత సమాజంలో వ్యవస్థ రాహిత్యం: ప్రసంగం కె. జగన్నాథశర్మ 9-15 సాహిత్య విమర్శ: ప్రాచీనాధునిక దృక్పథాలు: చర్చ 9-30 ఎస్. యు. నాగభూషణం 9-15 లలితసంగీతం: గాంధీ జీవితం: "గాంధీకొండ" పద్య చిత్రం శబ్ద చిత్రం: పై దేహి. వసంత. బాల్రిక్, సుశీల

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-45 లలితసంగీతం: ఎ. లక్ష్మి 8-20 చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు: కేయూర దాహదరిద్రము: నాటిక. రచన: పి సూర్య నారాయణమూర్తి మ॥ 1-30 గాంధీ జీవిత పథం: ప్రసంగం సా॥ 7-15 సస్యరక్షణ—వ్యవసాయపాఠశాల నవ పాఠం: నిర్వహణ సి. శ్రీనివాసన్ 8-30 మీరుకోరిన పాటలు 8-45 క్షుద్రరోగ నివారణ: ప్రసంగం: వీణ 7-45 శేర్తలై గోపాలన్ నాయర్:

హైదరాబాద్—బి

ఉ॥ 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-00 పిల్లిగానే మ॥ 2-00 కె ఎం. జేమ్ సా॥ 5-30 హిందూస్థానీ సంగీతం 7-20 చిత్రసీమ 7-50 మీరు అడిగినవారు 8.35 ప్రాదేశిక సంగీతం: లలామంగేష్కర్ ప్రభుదత్త, సురేంద్రకౌర్

మద్రాస్—ఎ

ఉ॥ 6-35 ఆర్. కె. సూర్యనారాయణ: నాదస్వరం 9-15 స్పాట్ లైట్ 9-3 సాహిత్యసంగీతం

మద్రాస్—బి

సా॥ 4-13 ఆటలసమీక్ష 6-00 సాహిత్య సంగీతం 6-30 లాలస: నాటిక. రచన: పి గణపతిశాస్త్రి 8-15 నామగిరిపేటై కృష్ణన్ నాదస్వరం 9-15 స్పాట్ లైట్ 9-3 సాహిత్యసంగీతం

వేలం మరియు టెండరు నోటీసు

కృష్ణా జిల్లా పామర్రు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఈ దిగువ సుదహరించినవి ది 6-2-74 తేదీ బుధవారము మధ్యాహ్నము గం. 12.00ల నుంచి పంచాయతీ ఆఫీసు భవనమునందు ఈ దిగువ సంతకము చేసిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం వేయబడును పాటలలో పాల్గొనదలచిన వారు ముందుగా తగిన ధరావతు చెల్లించి పాటలలో పాల్గొనవలయును.

మరియు అదేరోజు సాయంత్రము గం. 3-30ల వరకు ఈ దిగువ సుదహరించినవి పట్టాయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. మిగిలిన వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును:

వి వ ర ము లు

1 1974-75 సం॥కు మార్కెట్ ఆఫీసు. పశువు మార్కెట్ గదులు. కాటి చెట్టు, కొబ్బరిచెట్లు, చింతచెట్లు, మామిడిచెట్ల ఫలసాయము, ఆమ్ముతాయివారులు మరియు 1973-74 సం॥వు రంపోస్టు ఎత్తివు పారేసిన వార్తా పత్రికలు. మార్కెట్ ఆఫీసుకు రు. 250/- మిగిలిన అయిటములకు ప్రతి ఒక్కదానికి రు. 10/- ధరావతు చెల్లించవలెను.

2. 1974-75 సం॥నకు కిరసనాయిలు, అగ్గిపెట్టెలు పట్టాయి చేయుట. ధరావతు 20/- లు

3. 1974-75 సం॥ నైటు సాయిలు బండిని లాగుటకు ఎద్దు లేక దున్న మరియు డ్రైవరును పట్టాయి చేయుట ధరావతు రు 25/-లు

4. 1973-74 సం॥కు బంట్లు, సైకిళ్ళు లైసెన్సు బిళ్ళలు పట్టాయి చేయుట ధరావతు రు 5/- లు.

(సం) కె. జి. జి. ప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తుని మునిసిపాలిటీ ప్రకటన

1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 81 (2) మరియు 1920 సంవత్సరం ఎలిమెంటరీ ఎడ్యుకేషను చట్టము సెక్షను 35 లోని 2 వ ప్రోవిజో ప్రకారము డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి Roc. No. 29850/73 B 3. ది 23-11 73 లోని సూచనల నిమిత్తరించి 1-4-74 తేదీ నుండి ప్రస్తుతము ఇంటిపన్నుపై విధించుచున్న విద్యా పన్ను (Education Tax) ను ఈ క్రింద షెడ్యూలులో సూచించిన విధముగా హెచ్చుచేయుటకు తుని మునిసిపల్ కౌన్సిలు తీర్మానము నెం 264 ది. 22-12-73 లో ఉద్దేశించినారని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుచున్నది. ఈ విషయమై ఎవరికి నేనూ అభ్యంతరములు గాని, సలహాలుగాని వున్నయెడల ఈ ప్రకటన చేసిన తేదీనుండి 30 దినములలోగా మునిసిపల్ కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరుగారికి వ్రాతమూలముగా తెలియపరచుకొనవలెను

షెడ్యూలు

ప్రస్తుతము అమలులోవున్న విద్యాపన్ను (Education Tax) రేటు	ది 1-4-74 నుండి హెచ్చుచేయుటకు ఉద్దేశించిన విద్యాపన్ను (Education Tax) రేటు
అర్ధ సంవత్సరపు ఆస్తిపన్ను (General Tax) పై 12½ శాతము	సాంవత్సరిక అద్దె విలువపై అర్ధ సంవత్సరమునకు 2½ శాతము

(సం) ఎస్. ఎం. అహ్మద్,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు,
తుని మునిసిపాలిటీ.

తుని.
ది. 19-1-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ (రహదార్లు - భవనములు)

సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము,
ప్రజా పనుల శాఖ (రహదార్లు — భవనములు) ఏలూరు సర్కిలు, ఏలూరు

చిట్ టెండరు నోటీసు

నెం. 11/73-74 ది. 12-1-74

దిగువ తెలియపర్చబడిన పనికొరకు సీలువేసిన టెండర్లు యల్.యస్. కాంట్రాక్టు పద్ధతిలో, దిగువ తెలియపర్చబడిన క్లాసుల క్రింద ప్రజా పనుల శాఖ (రహదారులు-భవనములు)లో రిజిష్టరు అయిన కంట్రాక్టర్ల నుండి సూపరింటెండింగు ఇంజనీరు ప్రజా పనుల శాఖ (రహదారులు-భవనములు) ఏలూరు సర్కిలు-ఏలూరువారిచే, వారి కార్యాలయమునందు ది. 1-3-1974వ తేదీ మధ్యాహ్నము గం॥ 3-30 నిల (భారత కాలమాన ప్రకారం) వరకు తీసుకొనబడి. అదే రోజు మధ్యాహ్నము గం॥ 3-40 నిలకు (భారత కాలమాన ప్రకారం) తెరవబడును.

ఇతర డిపార్టుమెంటులో రిజిష్టరు అయిన కంట్రాక్టర్లు వారియొక్క రిజిస్ట్రేషన్ దాఖలా, టెండరు షెడ్యూల్సు కొరకు పెట్టుకొనే ధరఖాస్తులతోపాటు దాఖలు చేయవలయును.

ఎర్నెస్టు మనీ డిపాజిట్ లేని టెండర్లు తిరస్కరింపబడును.

వరుస నెం.	పనియొక్క పేరు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ చలానా లేక డి.డి. రూపంలో	ఎర్నెస్టు మనీ డిపాజిట్ బ్యాంక్ గ్యారంటీ రూపంలో	పని పూర్తి చేయు కాలము	కంట్రాక్టు యొక్క తరగతి
1	2	3	4	5	6	7	8
	ఇబ్రహీంపట్నం-కొండూరు రోడ్డు కె. ఎం. 0 00 నుండి 4 00 వరకూ ప్రక్కదారి నిర్మించుట.	స్పెషల్ డివిజన్ (ఆర్. అండ్ బి.) విజయవాడ					
1.	సర్-వర్కు : కె. ఎం 0 00 నుండి 1 00 వరకు.	—డిటో—	63-00	5.400-00	3.600-00	12 నెలలు	I నుండి III
2.	—డిటో :—కె. ఎం. 1 00 నుండి 2 00 వర్కు.	—డిటో—	63-00	8 100-00	5.800-00	12 నెలలు	I నుండి II
3.	—డిటో— కె. ఎం. 2.00 నుండి 3 00 వరకు.	—డిటో—	63-00	6.400-00	4 300-00	12 నెలలు	I నుండి III
4	—డిటో— కె. ఎం. 3 00 నుండి 4 00 వరకు.	—డిటో—	63-00	5.700-00	3 800-00	12 నెలలు	I నుండి III

టెండరు డాక్యుమెంట్లు పట్టాయి కొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ (రహదార్లు-భవనములు) ఏలూరు సర్కిలు, ఏలూరు వారికి ది 14-2-74 వ తేదీ సాయంత్రం 5-00 గంటల వరకు లేదా ఆలస్యముగాని చేరునట్లు పంపుకొనవలెను. పై దస్తావేజులతోపాటుగా, పైనతెలియపర్చబడిన టెండరు షెడ్యూల్సు ఖరీదు (ఎటువంటి పరిస్థితులలోనూ పోనము ఇవ్వబడదు) "III Other remittence to the credit of the Executive Engineer" వారి ఎకౌంటుకు చెల్లించి అందుమీదట పొందిన చలాను జతపర్చి పంపవలయును.

టెండరు షెడ్యూల్సు ఖరీదుగా డిమాండ్ డ్రాఫ్టులు స్వీకరింపబడవు.

టెండరు షెడ్యూల్సు ది. 18-2-74 నుండి 23-2-74 వ తేదీవరకు కార్యాలయము పనిచేయు దినములలో సాయంత్రము గం॥ 5-00ల వరకు ఇవ్వబడును.

N. B: టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు ఎలూరు సర్కిలు ఆఫీసులో డెలివరీ తీసుకొనవలయును.

యస్. యస్. శాస్త్రి,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజా పనుల శాఖ (రహదారులు-భవనములు),
ఏలూరు సర్కిలు, ఏలూరు.